# ప్రభాత సమాచారం

https: epaper.prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

■ గురువారం | 21 ఆగస్టు 2025 | ■ 12 పేజీలు


## టీబీజీకేఎస్ గౌరవ అధ్యక్షుడిగా కొప్పుల ఈశ్వర్

■ కొప్పుల ఈశ్వర్‌ను కలిసిన బీఆర్ఎస్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు బాల్క సుమన్, నడిపెల్లి దివాకర్ రావు, దుర్గం చిన్నయ్య




12




12

# రైతులు అధైర్యపడొద్దు

■ వరద నష్టాల నివారణకు చర్యలు తీసుకోవాలి

■ జిల్లాలో సర్వే చేసిన అధికారులు పూర్తి స్థాయిలో నివేదికలు సమర్పించాలి

■ అధికారులతో సమీక్షా సమావేశంలో ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు

■ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసిన మంత్రి

■ విద్యార్థులు చదువుపై దృష్టి సారించాలి



■ ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి

జిల్లాలో వరదవల్ల పంట నష్టపోయిన రైతాంగాన్ని అదుకుంటామని, అధైర్య పడొద్దని ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జీ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. కలెక్టరేట్‌లో వరదల వల్ల జరిగిన నష్టాల నివారణపై బుధవారం అధికారులతో సమీక్షించారు. అంతకు ముందు మండలంలోని రాజూరా గ్రామంలో వరదలకు దెబ్బతిన్న కల్వర్టును పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జిల్లాలో వారం రోజుల్లో కురిసిన బారీ వర్షాల వల్ల ఏర్పడిన నష్టాల నివారణకు అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో తక్కువ సమయంలో ఎక్కువ వర్షపాతం నమోదైనందున వాగులు, ఒర్రెలు ప్రమాదకర స్థాయిలో ప్రవహించడంతో లోతట్టు ప్రాంతాలు జలమయమయి నష్టం వాటిల్లిందన్నారు. వర్షాల వల్ల జిల్లాలో 6,453 ఎకరాల్లో పంట నష్టం జరిగిందని అధికారులు ప్రాథమికంగా అంచనా వేశారని అన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి పూర్తి స్థాయిలో వరద నష్టాల నివేదికలు సమర్పించాలని అదేశించారు. పంటనష్ట పోయిన పంటలకు ఎకరానికి రూ. 10వేల నష్టపరిహారం అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. తెగిపోయిన రోడ్లు, వంతెనలు, లోలెవల్ వంతెనల వద్ద త్వరితగతిన మరమ్మతు పనులు చేపట్టాలని సూచించారు. జిల్లాలో చనిపోయిన పశువుల వివరాలతో నివేదికలను రుపొందించి సమర్పించాలన్నారు. కలెక్టర్ వెంకటేష్ దోత్రే మాట్లాడుతూ భారీ వర్షాలకు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు.

12



## ముంచెత్తిన ప్రాణహిత

■ ప్రాణహిత బ్యాక్ వాటర్‌తో నీటితో నీట మునిగిన పంటలు

■ ఉధృతంగాగ ప్రవహిస్తున్న ప్రాణహిత, పెన్‌గంగా ■ ఆందోళనలో రైతులు

ప్రాణహిత నదికి మరోసారి వరద పోటెత్తడంతో తీర ప్రాంతాల్లోని పత్తి పంట వరద నీటిలో మునిగిపోయింది. మండల సరిహద్దులో ప్రవహిస్తున్న ప్రాణహిత నది మహారాష్ట్రలోని ఎగువ ప్రాంతంలో కురుస్తున్న వర్షాలకు నదికి భారీగా బ్యాక్ వాటర్ రావడంతో పంట పొలాల్లోకి నీరు చేరింది. దీంతో రైతులు సాగు చేస్తున్న పత్తి పంట మరోసారి నీట మునగడంతో తీర ప్రాంత రైతులకు తీరని నష్టం మిగిల్చింది. ఇప్పటికే ప్రాణహిత నదికి వరద రూపంలో పత్తి పంటను ముంచెత్తగా మరోసారి వచ్చిన వరద కారణంగా రైతుల లబోదిబోమంటున్నారు.

## పంటకు బీమా ఉంటేనే రైతుకు ధీమా

■ ఎకరాకు 10వేలు సరిపోవు

■ వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన ఎమ్మెల్యే పాయల్ శంకర్

రైతులు సాగు చేసే పంటలకు బీమా ఉంటేనే రైతులు ధీమాగా వ్యవసాయం చేసే అవకాశం ఉంటుందని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. ఇలాంటి విపత్కర సమయాల్లో పాలకుల పరామర్శ కాకుండా మానవతా దృక్పథంతో రైతులకు భరోసా కల్పించాలని పాయల్ శంకర్ అన్నారు.






## ఎరువుల కొరత రావొద్దు

■ జిల్లాలో ఎరువుల కొరత లేదు..

■ ఎరువులపై అసత్య ప్రచారం చేయవద్దు

■ నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

■ ఎరువుల దుకాణలను జిల్లా ఎస్పీ జానకీ షర్మిలతో కలిసి తనిఖీ చేసిన కలెక్టర్..

జిల్లా రైతులకు ఎరువులు, విత్తనాలు సకాలంలో అందుబాటులో ఉండేలా పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ స్పష్టం చేశారు. బుధవారం సోన్ మండల కేంద్రంలోని డీసీఎంఎస్ రైతు సేవా కేంద్రం ఎరువుల, విత్తనాల షాపును జిల్లా ఎస్పీ జానకి షర్మిలతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో ఎరువుల కొరత లేదని, అసత్య ప్రచారం చేయవద్దన్నారు. యూరియా, ఎరువులు సరిపడా ఉన్నాయని తెలిపారు.



## వరద కష్టాలు

■ రోగిని ఆస్పత్రికి తీసుకెళ్లేందుకు తిప్పలు..

■ భుజంపై ఎక్కించుకొని వాగు దాటిన వైనం

■ కెరమెరి మండలంలో ఘటన

## ప్రజల రక్షణే ప్రథమ కర్తవ్యం గోదావరి తీరానికి వెళ్లవద్దు

■ సురక్షిత ప్రాంతాలకు లోతట్టు ప్రాంతవాసులు

■ మూడు ఎస్టీఆర్ఎఫ్ బృందాలు సిద్ధం

■ మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్..



## గోదావరి నది తీరానికి ఎవరు వెళ్లకుండా

# పటిష్ట బందోబస్తు నిర్వహించాలి

### ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి - మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్







**మంచిర్యాల, ఆగస్టు 20 (ప్రభాత సమాచారం)**

గత వారం రోజుల నుండి జిల్లాలో కురుస్తున్న వర్షాల కారణంగా జిల్లాలోని వాగులు, గోదావరి నది ఉధృతంగా ప్రవహిస్తున్న నేపథ్యంలో ఆయా ప్రాంతాలలోకి ఎవరు వెళ్లకుండా బందోబస్తు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని కాలేజ్ రోడ్డులో గల గోదావరి నది పరివాహక ప్రాంతాన్ని జిల్లా అదనపు కలెక్టర్ పి. చంద్రయ్య, మండల తహసిల్దార్ రఫతుల్లా, సి. ఐ. ప్రమోద్ లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారీ వర్షాల నేపథ్యంలో ప్రజారక్షణ దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఈ క్రమంలో ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు, నది తీరాలకు ఎవరు వెళ్లకుండా పోలీసు శాఖ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించాలని తెలిపారు. జిల్లాలో వరద పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ప్రజల సంక్షేమం దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, లోతట్టు, వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి పునరావాసం కల్పించడం జరిగిందని తెలిపారు. తక్షణ సహాయం కోసం సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి 24 గంటలు అందుబాటులో ఉంటున్నామని, అత్యవసర సేవల నిమిత్తం 90 మంది సభ్యులతో కూడిన 3 ఎస్ డి ఆర్ ఎఫ్ బృందాలు, రక్షణ పరికరాలతో సిద్ధంగా ఉన్నారని తెలిపారు. మండల తహసిల్దార్, సి.ఐ., ఆర్.ఎం.ఓ.లు భీష్మ, శ్రీధర్ లతో కలిసి మాత శిశు ఆసుపత్రిలో వార్డులు, మందుల నిల్వలు, ఐసియు, పిల్లల వార్డు, పారిశుద్ధ్య నిర్వహణ అంశాలను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని, ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజలకు వైద్య సేవలు అందించాలని తెలిపారు. ఆసుపత్రిలోని వార్డులు, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, సి.సి. కెమెరాల ద్వారా పర్యవేక్షించి అశుభ్రంగా చేసే వారిపై తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం కాలేజ్ రోడ్డులో కొనసాగుతున్న ప్రభుత్వ ఆసుపత్రి, పాత మంచిర్యాలలో నిర్మితమవుతున్న మహిళా శక్తి భవన్ నిర్మాణ పనులను పరిశీలించారు. గుత్తేదారుల సమన్వయంతో త్వరితగతిన పనులు పూర్తి చేయాలని తెలిపారు.



## ఉప్పొంగుతున్న ప్రాణహిత..

# రాకపోకలకు అంతరాయం

**బెజ్జూర్, ఆగస్టు 20 (ప్రభాత సమాచారం)**

తెలంగాణ, మహారాష్ట్ర సరిహద్దుల్లో ప్రవహిస్తున్న ప్రాణహిత నది ఉప్పొంగి పరవళ్ళు తొక్కుతుంది. బుధవారం సాయంత్రం వరకు బెజ్జూరు మండలంలోని ప్రాణహిత ఎగువ ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షాలకు నది ఉప్పొంగి పరవళ్ళు తొక్కుతుంది. బెజ్జూర్ మండలంలోని తల్లై, పాపన్నపేట రహదారిపై వరద నీరు చేరడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. దీంతో తలాయి, తిక్క పల్లి భీమారం గ్రామాలకు వెళ్లేందుకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. బెజ్జూరు మండలంలోని మగవెల్లి, సోమిని, తల్లై, భీమారం, ముగవెల్లి,పాపన్న పేట, తిక్కపల్లి తదితర గ్రామాల పత్తి పంట పొలాలకు వరద నీరు భారీగా చేరుతుంది. ప్రతి సంవత్సరం పంటలు నష్టపోతున్నాయి.. అయినప్పటికీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి పంటలు నష్టపోయిన వివరాలను సేకరించి, పరిహారం అందించాలని రైతులు కోరుతున్నారు.

# పండుగలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలి

### భైంసా అడిషినల్ ఎస్పీ అవినాష్ కుమార్



**ముథోల్, ఆగస్టు 20 (ప్రభాత సమాచారం)**

ప్రతి ఒక్కరు కలిసి మెలసి ఉంటూ అన్ని మతాలకు చెందిన ప్రజలు శాంతియుత వాతావరణంలో పండుగలు జరుపుకుంటు మత సామరస్యానికి ప్రతీకగా నిలవాలని భైంసా అడిషినల్ ఎస్పీ అవినాష్ కుమార్ అన్నారు. మండల కేంద్రమైన ముథోల్‌లోని ఓ హాల్‌లో బుధవారం నిర్వహించిన శాంతి కమిటి సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ప్రతి మండపాల్లో నిర్వాహకులు పోలీసులు నిర్ణయించిన నియమాలను కచ్చితంగా పాటించాలని కోరారు. గణేష్ మండపాల నిర్వాహకులు నిమజ్జనం రోజు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులకు సహకరించాలన్నారు. పరిమితికి మించి డీజె సౌండ్లను పెట్టుకోవద్దని ఎలాంటి గొడవలకు తావులేకుండా శోభాయాత్ర ప్రశాంతంగా జరుపుకోవాలని అన్నారు. పోలీసులు గణేష్ మండపాల నిర్వాహకులకు అందుబాటులో ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీలత, సీఐ మల్లేష్, ఎస్సై బిట్ల పెర్సిస్, గ్రామ పంచాయతీ ఈవో అన్వర్, ఉత్సవ ఉత్సవ కమిటీ అధ్యక్షులు రోళ్ల రమేష్, ధర్మపురి సుదర్శన్, మాజీ సర్పంచ్ అనిల్, వీడీసీ అధ్యక్షులు విట్టల్, దశరథ్, నాయకులు కోరి పోతన్న, తాటేవార్ రమేష్, గడ్డం సుభాష్, మైత్రి సాయినాథ్, జాంబుల సాయి ప్రసాద్, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో ఆకస్మిక తనిఖీ




**లక్షెట్టిపేట, ఆగస్టు 20 (ప్రభాత సమాచారం)**

మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఐఈఆర్‌సి కేంద్ర, ప్రాథమిక పాఠశాలను జిల్లా విద్యాధికారి యాదయ్య బుధవారం సందర్శించారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని రికార్డుల పరిశీలన, మధ్యాహ్న భోజనమును, భవిత కేంద్రంలో వసతులను, రికార్డులను, బస్టాండ్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల ప్రగతిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సెక్టోరల్ అధికారి చౌదరి మండల విద్యాధికారి శైలజ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల్, కే శ్రీనివాస్ ఐఆర్పీలు రమేష్ శంకర్ సిఆర్పీలు సురేష్, రవి తదితరులు పాల్గొన్నారు.



## ఎట్టి పరిస్థితుల్లోనూ

# ఎరువుల కొరత రావద్దు

### నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**సోన్, ఆగస్టు 20 (ప్రభాత సమాచారం)**

జిల్లా రైతులకు ఎరువులు, విత్తనాలు సకాలంలో అందుబాటులో ఉండేలా పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ స్పష్టం చేశారు. బుధవారం సోన్ మండల కేంద్రంలోని డీసీఎంఎస్ రైతు సేవా కేంద్రం ఎరువుల, విత్తనాల షాపును జిల్లా ఎస్పీ జానకి షర్మిలతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో ఎరువుల కొరత లేదని, యూరియా, డీఏపీ వంటి ఎరువులు సరిపడా స్టాక్‌లో ఉన్నాయని తెలిపారు. రైతులు వ్యవసాయ శాఖ అధికారుల సూచనల ప్రకారం ఎరువులను వినియోగించాలని సూచించారు. ప్రతి షాపులో ఎరువుల రేటు చార్ట్ తప్పనిసరిగా ప్రదర్శించాలని నిర్వాహకులను ఆదేశించారు. ఎరువుల సరఫరాలో ఎటువంటి లోపాలు తలెత్తకుండా పర్యవేక్షణ నిరంతరం కొనసాగించాలని వ్యవసాయ, రెవెన్యూ, పోలీస్ అధికారులను ఆదేశించారు. అలాగే రైతులు ఎరువుల వినియోగంలో జాగ్రత్తలు పాటించేలా, సరైన విధానంలో వ్యవసాయం సాగించేలా అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్, ఎస్పీలు సోన్ గోదావరి పుష్కర ఘాటును పరిశీలించారు. భారీ వర్షాలతో గోదావరి నది వరద ప్రవాహాన్ని అంచనా వేస్తూ గణేష్ నిమజ్జనానికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. వర్షాల కారణంగా పంట నష్టం జరిగితే వెంటనే సర్వే పూర్తి చేసి నివేదికలు సమర్పించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఏఎస్పీ రాజేష్ మీనా, ఆర్డీఓ రత్న కళ్యాణి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంజి ప్రసాద్, తహసీల్దార్ మల్లేష్, రైతులు, పాల్గొన్నారు.



## సర్వే నిర్వహించి నష్టాన్ని

# అంచనా వేయండి

### ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్, ఆగస్టు 20 (ప్రభాత సమాచారం)**

వరద ప్రభావిత ప్రాంతాల్లో తక్షణ సర్వే నిర్వహించి అంచనాలు తయారు చేయాలనీ కలెక్టర్ రాజర్శి షా అన్నారు. జిల్లాలో వరద బీభత్సానికి దెబ్బతిన్న వివరాలు, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా మెడికల్ క్యాంప్, సానిటేశన్, తదితర వాటి పైబుధవారం సంబంధిత అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. గత కొద్ది రోజులుగా ఎడతెరిపిలేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా జిల్లాలో పలు ప్రాంతాల్లో వరదలు ఏర్పడి నష్టాలు సంభవించాయన్నారు. పునరుద్ధరణ చర్యలు, అవసరమైన సహాయం అందించడం పై స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేశారు. అలాగే, సౌర విద్యుత్ సంస్థాపన కోసం జిల్లాలోని ప్రభుత్వ భవనాల సర్వే పై కూడా సమీక్ష నిర్వహించి, అనుసరించాల్సిన పద్ధతుల గురించి సూచనలు ఇచ్చారు. అధికారులు ప్రజలకు తక్షణ సహాయం అందించేందుకు చురుగ్గా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పని చేసి జిల్లాలో వర్షానికి దెబ్బతిన్న పంటలను, రోడ్లు, తదితర వాటి అంచనాలను వేగవంతంగా పూర్తి చేసి నివేదికలు సమర్పించాలని సూచించారు. సంబంధిత అధికారులు సర్వే నిర్వహించేటప్పుడు ప్రత్యామ్నాయ ఏర్పాట్లతో పాటు శాశ్వత పరిష్కారానికి మండల, జీపీల వారిగా సర్వే చేసి నివేదికలు సమర్పించాలని, విద్యుత్, ఇళ్లలోకి నీరు చేరడం ప్రతీ సారి వర్షాలు పడినప్పుడు ఇదే పరిస్థితి నెలకొంటుందని అన్నారు. దీనికి శాశ్వత పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో సర్వేను పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశించారు. మున్సిపల్, ఇరిగేషన్, తదితర సంబంధిత సిబ్బంది నిర్వహించిన సర్వే అనంతరం సూపర్ చెక్ చేయాలని, సర్వేలో ఎటువంటి పొరపాట్లకు తావివ్వకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.



## వరదలతో దెబ్బతిన్న రహదారుల
# మరమ్మత్తు పనులు త్వరగా చేపట్టాలి

- ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవన నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలతో వేగవంతం చేయాలి
- మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలి
- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**మంచిర్యాల, ఆగస్టు 20 (ప్రభాత సమాచారం)**
జిల్లాలో కురిసిన వర్షాల కారణంగా దెబ్బతిన్న రహదారుల పనులు త్వరగా చేపట్టి పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని భీమారం మండలం పరిధిలో గల బూరుగుపల్లి నుండి దాంపూర్ కు వెళ్లే దారిలో గర్రెపల్లి సమీపంలో దెబ్బతిన్న రహదారిని మండల పరిషత్ అభివృద్ధి అధికారి మధుసూదన్, ఉపతహసిల్దార్ అంజమ్మ లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గత వారం రోజులుగా జిల్లాలో కురుస్తున్న వర్షాల కారణంగా దెబ్బతిన్న రహదారులను పరిశీలించి పనులు చేపట్టే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో ప్రజారక్షణ దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు, నది తీరాలకు ఎవరు వెళ్లకుండా పోలీసు శాఖ ఆధ్వర్యంలో బందోబస్తు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. లోతట్టు, వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి పునరావాసం కల్పించడం జరిగిందని తెలిపారు. తక్షణ సహాయం కోసం సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి 24 గంటలు అందుబాటులో ఉంటున్నామని, అత్యవసర సేవల నిమిత్తం 90 మంది సభ్యులతో కూడిన 3 ఎస్.డి.ఆర్.ఎఫ్. బృందాలు, రక్షణ పరికరాలతో సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ప్రజా రక్షణ దిశగా అన్ని చర్యలు చేపడుతున్నామని తెలిపారు. మండల కేంద్రంలో కొనసాగుతున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పనులను పరిశీలించారు. ప్రజల ఆరోగ్యం దృష్ట్యా వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ఇందులో భాగంగా స్థానిక ప్రజలకు మెరుగైన, వేగవంతమైన వైద్య సేవలు అందించేందుకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. అధికారులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి తరగతి గదులు, రిజిస్టర్లు, వంటశాల, మధ్యాహ్న భోజనం నాణ్యత, పరిసరాలను పరిశీలించారు. మెనూ ప్రకారం విద్యార్థులకు సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారంతో పాటు శుద్ధమైన త్రాగు నీటిని అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు, ఆహారం తయారీ సమయంలో శుభ్రత నిబంధనలు పాటించాలని, తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యవసర సరుకులు వినియోగించాలని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యా బోధన చేయాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని జూనియర్ కళాశాల వరకు నవీకరించిన నేపథ్యంలో కొనసాగుతున్న ఇంటర్మీడియట్ అదనపు గదుల నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

# మొబైల్ ఫోరెన్సిక్ వాహనాన్ని ప్రారంభించిన సీపీ అంబర్ కిషోర్ ఝా





**మంచిర్యాల, ఆగస్టు 20 (ప్రభాత సమాచారం)**
నేరానికి సంబంధించి సంఘటన స్థలంలో నిందితులను గుర్తించడంతో పాటు సాక్ష్యాధారాలను సేకరించే ఫోరెన్సిక్ విభాగాన్ని మరింత బలోపేతం చేస్తూ తెలంగాణ రాష్ట్ర ఫోరెన్సిక్ విభాగం రామగుండం పోలీస్ కమిషనరేట్ నూతనంగా మొబ్కెల్ ఫోరెన్సిక్ వాహనాన్ని అందజేసారు. ఈ వాహనాన్ని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్బంగా రామగుండం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రస్తుతం అందుబాటులో ఉన్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని, అత్యాధునిక పరికరాలతో రూపొందించబడిన ఈ మొబ్కెల్ ఫోరెన్సిక్ వాహనాని రామగుండం కమిషనరేట్ పోలీసులకు మరింత మెరుగైన సేవలందించనున్నది. ఇకపై ఎద్కెనా నేరం జరిగిన ప్రదేశానికి ఫోరెన్సిక్, ఫింగర్ ప్రింట్ అధికారులు, సిబ్బంది ఈ మొబ్కెల్ ఫోరెన్సిక్ వాహనంలో చేరుకోని సంఘటన జరిగిన స్థలం నుండి రక్తమరకలు, వేలి ముద్రలతో ఇతర సాక్ష్యాదారాలను సేకరించి ఈ మోబైల్ వాహనంలో ఏర్పాటు చేసిన ఆధునిక పరికరాలతో పరీక్షలను నిర్వహించి సంబంధిత దర్యాప్తు అధికారికి ప్రాథమిక సాక్ష్యాధారాలను అందజేయడం జరుగుతుందని. రామగుండం పోలీస్ కమిషనర్ తెలియజేసారు. పోలీసు సిబ్బంది ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై ఎప్పటికప్పుడు అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్ర మంలో స్పెషల్ బ్రాంచ్ ఏసిపి మల్లారెడ్డి, ఏ ఓ శ్రీనివాస్, ఏ ఆర్ ఏసీపీ ప్రతాప్, ఏ. రాము, అసిస్టెంట్ డైరెక్టర్ ఆర్ ఎఫ్ ఎస్ ఎల్ మంచిర్యాల్, ఇన్స్పెక్టర్ లు రవీందర్, చంద్రశేఖర్ గౌడ్, ఆర్ఐ లు దామోదర్, మల్లేశం, ఆర్ ఎస్ఐ ప్రవీణ్ కుమార్, సిసి హరీష్ తో ఇతర పోలీస్, క్లూస్ టీమ్, సిబ్బంది పాల్గొన్నారు.



## ఏటీసీ ద్వారా విద్యార్థులకు
# అందుబాటులో స్కిల్ డెవలప్మెంట్
### రిటైర్డ్ ఐఏఎస్ అధికారి సుందర కుమార్

**మంచిర్యాల, ఆగస్టు 20 (ప్రభాత సమాచారం)**
ప్రభుత్వం అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ల ద్వారా విద్యార్థులకు స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాన్ని అందుబాటులోకి తీసుకురావడం సంతోషంగా ఉందని రిటైర్డ్ ఐ.ఎ.ఎస్. సుందర కుమార్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ, అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను ఐటిఐ ప్రిన్సిపల్ వై. రమేష్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా సుందర కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థులకు అందుబాటులో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ల ద్వారా స్కిల్డ్ డెవలప్మెంట్ కార్యక్రమాన్ని అందుబాటులో ఉంచిందని, విద్యార్థులు అవకాశాన్ని వినియోగించుకొని నైపుణ్యత పెంపొందించుకోవాలని తెలిపారు. పాత ఐటిఐ లలో ఉన్నయంత్రాలకు, ప్రస్తుతం అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లలో ఏర్పాటు చేసిన అధునాతన యంత్రాలకు చాలా వ్యత్యాసం ఉందని, వీటి ద్వారా శిక్షణ పొందిన విద్యార్థులకు పరిశ్రమలు, నిర్మాణ రంగాలలో ఉపాధి పొందేందుకు మరింత అవకాశం ఉంటుందని తెలిపారు. భారీ, మధ్య, చిన్న తరహా పరిశ్రమలలో అత్యాధునిక యంత్రాలను వినియోగిస్తున్నారని, ఈ నేపథ్యంలో ఎ.టి.సిలలో శిక్షణ పొందిన అభ్యర్థులకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని తెలిపారు. ఐటిఐ ప్రిన్సిపల్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని అడ్వాన్సుడ్ టెక్నాలజీ సెంటర్ లో 92 శాతం అడ్మిషన్లు పూర్తయ్యాయని, 6 అడ్వాన్స్ టెక్నాలజీ ట్రేడ్ లలో 172 సీట్లు ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో శిక్షణ అధికారి దత్తాత్రి, శ్రీధర్ రాజు, హఫీజ్, ఉపశిక్షణ అధికారి సోహెబ్, అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# 22న మినీ జాబ్ మేళా

**మంచిర్యాల, ఆగస్టు 20 (ప్రభాత సమాచారం)**
జిల్లా కేంద్రంలోని మిమ్స్ డిగ్రీ కళాశాలలో ఈనెల 22న ఉదయం 10:30 గంటలకు మినీ జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఉపాధి కల్పన అధికారి రవికృష్ణ తెలిపారు. శ్రీ ఆర్యవర్త ఇన్ఫోటెక్ సంస్థలో మంచిర్యాల ప్రాంతంలో 100 ఎక్స్. ఎంఎల్, ఈ.పి.యు.బి. ప్రోగ్రామర్ పోస్టుల భర్తీ కొరకు 18-30 సంవత్సరాల వయసు, ఏదేని డిగ్రీ కలిగిన పురుషులు/మహిళ అభ్యర్థులు తమ దరఖాస్తు, విద్యార్హత ధ్రువపత్రాలతో సకాలంలో మినీ జాబ్ మేళాకు హాజరుకావాలని తెలిపారు. వివరాలకు 9949084387, 9110368501, 7702284181, 9963452486 నంబర్లలో సంప్రదించవచ్చని తెలిపారు.

# పంటకు బీమా ఉంటేనే రైతుకు ధీమా
### ఎమ్మెల్యే పాయల్ శంకర్




**ఆదిలాబాద్, ఆగస్టు 20 (ప్రభాత సమాచారం)**
రైతులు సాగు చేసే పంటలకు బీమా ఉంటేనే రైతులు ధీమాగా వ్యవసాయం చేసే అవకాశం ఉంటుందని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. ఇలాంటి విపత్కర సమయాల్లో పాలకుల పరామర్శ కాకుండా మానవతా దృక్పథంతో రైతులకు భరోసా కల్పించాలని ఆయన అన్నారు. నియోజకవర్గంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలతో గత మూడు, నాలుగు రోజులుగా కురిసిన భారీ వర్షాలకు నీట మునిగిన పంట పొలాలను విస్తృతంగా పరిశీలించిన అనంతరం బుధవారం ఎమ్మెల్యే క్యామ్ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం నష్టపోయిన రైతులకు 10,000 ఇస్తే ఎలాంటి లాభం లేదని మిగతా విత్తనాలను సబ్సిడీలో అందించాలని సూచించారు. అదేవిధంగా కోతకు గురైన భూములను చదును చేసుకునేందుకు ఎన్ఆర్ఈజీఎస్ ను అనుసంధానం చేయాలని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఫసల్ బీమా యోజన పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసి ఉంటే రాష్ట్ర ప్రభుత్వం పై భారం పడకుండా ఉండేదని, రైతులకు సైతం ఇలాంటి ఇబ్బందులు తప్పేవని అన్నారు. సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు బ్రహ్మానంద్, రవి, లాలామున్నా, ప్రవీణ్, దినేష్, సంతోష్ పాల్గొన్నారు.

# వరద కష్టాలు.. మహిళా రోగిని ఆసుపత్రికి తరలించేందుకు పాట్లు

**కెరమెరి, ఆగస్టు 20 (ప్రభాత సమాచారం)**
కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కెరమెరి మండలంలోని బోరిలాల్ గూడ చెందిన పవార్ కవిత గత రెండు రోజుల నుంచి తీవ్రజ్వరంతో బాధపడుతోంది. మరోవైపు జిల్లాలో రెండు రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాల కారణంగా మండలంలోని అనార్పల్లి పెద్దవాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. వాగు ప్రవాహం తగ్గకపోవడంతో మహిళ ఆసుపత్రికి తరలించేందుకు గ్రామస్తులు సాహసం చేశారు. బుధవారం ఉదయం ప్రవహిస్తున్న వాగులో పీకలలోతు నీటిలో ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని మహిళలను భుజం పై ఎక్కించుకొని వాగు దాటించారు. అనంతరం ఆమెను వైద్యం కోసం కెరమెరి ప్రభుత్వం ఆస్పత్రికి తరలించారు.





## శాంతియుత వాతావరణంలో
# గణేష్ ఉత్సవాలు నిర్వహించాలి
### నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్, ఆగస్టు 20 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ జిల్లాలో గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా, సోదర భావంతో నిర్వహించుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పిలుపునిచ్చారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన గణేష్ ఉత్సవాల పై పీస్ కమిటీ సమావేశంలో జిల్లా ఎస్పీ జానకి షర్మిల తో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. గణేష్ ఉత్సవాల నిర్వహణ పై హిందూ, ముస్లిం ప్రతినిధుల అభిప్రాయాలు, సూచనలు ఆమె స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గణేష్ ఉత్సవాలు సామాజిక సమైక్యతకు ప్రతీకగా నిలవాలని, ప్రతి ఒక్కరు స్నేహపూర్వకంగా జరుపుకోవాలని కోరారు. ప్రజల ఆచార సంప్రదాయాలకు భంగం కలగకుండా ఉత్సవాలు జరగాలని సూచించారు. ప్రతిష్ఠాపనలు, నిమజ్జనం సహా అన్ని కార్యక్రమాలు ప్రశాంత వాతావరణంలో ముగియాలని తెలిపారు. జిల్లా, డివిజన్ స్థాయిలో అధికారులు ప్రత్యేక సమావేశాలు నిర్వహించి సమగ్ర ప్రణాళిక రూపొందించాలని కలెక్టర్ ఆదేశించారు. నిర్మల్, బైంసా, ఖానాపూర్ పట్టణాల్లో రూట్‌ల వారీగా బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. ప్రతీ మండపం వద్ద సీసీ కెమెరాలు అమర్చాలని, శానిటేషన్ పనులు నిరంతరం కొనసాగాలని సూచించారు. కేబుల్ వైర్లు, విద్యుత్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని చెప్పారు. నిమజ్జనం జరిగే రూట్లలో అవసరమైన మరమ్మతులు చేపట్టాలని, రహదారులు సక్రమంగా ఉండేలా పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బారికేడింగ్ ఏర్పాటు చేయాలని, అవసరమైన చోట్ల క్రేన్‌లను సిద్ధం చేయాలని సూచించారు. నిర్మల్, బైంసా, ఖానాపూర్ పట్టణాల్లో నిమజ్జన ప్రాంతాలను అధికారులు ముందుగానే పరిశీలించాలని, అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. రెవెన్యూ, పోలీస్, మున్సిపల్, పంచాయతీ, వైద్య ఆరోగ్య, విద్యుత్ తదితర విభాగాలు పరస్పర సమన్వయంతో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లా ఎస్పీ జానకి షర్మిల మాట్లాడుతూ, గణేష్ ఉత్సవాల సందర్భంగా శాంతిభద్రతల విషయంలో పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు చేపడతారని తెలిపారు. ప్రతి మండపం వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు



చేయాలని, ప్రత్యేక బందోబస్తు ఉంటుందని స్పష్టం చేశారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఏఎస్పీ అవినాష్ కుమార్, రాజేష్ మీనా, బైంసా సబ్ కలెక్టర్ సంకేత్ కుమార్, ఆర్డీఓ రత్న కళ్యాణి, బైంసా మార్కెట్ కమిటీ చైర్మన్ అనంతరావు పటేల్, ఉత్సవ కమిటీ సభ్యులు, ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లిలో ఘనంగా
# రాజీవ్ గాంధీ జయంతి

**బెల్లంపల్లి, ఆగస్టు 20 (ప్రభాత సమాచారం)**
బెల్లంపల్లి పట్టణంలోని కాంగ్రెస్ కార్యాలయంలో బుధవారం ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆదేశాలతో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ముచ్చర్ల మల్లయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ మత్తమారి సూరిబాబుల నేతృత్వంలో కాంగ్రెస్ నాయకులు మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ 81వ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ముందుగా రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. దేశంలో పేద ప్రజల అభ్యున్నతి కోసం రాజీవ్ గాంధీ తీసుకు వచ్చిన సంక్షేమ, ఉపాధి, విద్య, సాంకేతికత, గ్రామీణాభివృద్ధి వంటి రంగాలలో సాధించిన ప్రగతిని శ్లాఘించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు చిలుముల శంకర్, బండి ప్రభాకర్, కృష్ణమోహన్, దేవసాని ఆనంద్ లతోపాటు బెల్లంపల్లి పట్టణానికి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## మంత్రిని కలిసిన లక్ష్మణచందా నాయకులు

**లక్ష్మణచందా, ఆగస్టు 20 (ప్రభాత సమాచారం)**
జిల్లాలోని లక్ష్మణ చందా మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం జిల్లా ఇంచార్జీ మంత్రి జూపల్లి కృష్ణారావును కలిశారు. డీసీసీబీ ఉపాధ్యక్షులు రఘునందన్ రెడ్డి సీనియర్ నాయకులు సురేందర్ రెడ్డితో పాటు మండల పార్టీ నాయకులు మంత్రిని కలిసి మండల సమస్యలను వివరించినట్లు వారు తెలిపారు.



## వినాయక విగ్రహాల తరలింపులో అప్రమత్తంగా ఉండాలి

**బెల్లంపల్లి, ఆగస్టు 20 (ప్రభాత సమాచారం)**
ఈనెల 27న జరిగే వినాయక చవితి పండుగ సందర్భంగా తరలించే విగ్రహాల విషయంలో విద్యుత్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని విద్యుత్ శాఖ ఎస్ ఈ ఉత్తమ్ అధికారులను ఆదేశించారు. బుధవారం బెల్లంపల్లి విద్యుత్ కాంపౌండ్‌లో జరిగిన సమావేశంలో అధికారులతో మాట్లాడారు. వినాయక విగ్రహాల తయారీ కేంద్రాలను సందర్శించి ప్రమాదకరంగా ఉన్న లైన్ ఇలా ఎత్తును పెంచాలని సూచించారు. వినాయక మండపాల వద్ద విద్యుత్ భద్రత చర్యలు పాటించాలని కోరారు. విగ్రహాల ఎత్తును బట్టి రూటు నిర్ణయించుకోవాలని ఎక్కడైనా సమస్యలు ఉంటే విద్యుత్ సిబ్బందికి తెలియజేయాలని కోరారు. మెటల్ ఫ్రేమ్‌తో కూడిన డెకరేషన్‌లను వీలైనంతవరకు తగ్గించాలని కోరారు. మండపాల వద్ద విద్యుత్ కనెక్షన్ కోసం సామాన్యులు స్తంభాలు ఎక్కవ వద్దని, విద్యుత్ సిబ్బంది ద్వారా మాత్రమే కనెక్షన్ పొందాలని నిర్వాహకులకు సూచించారు. ఐఎస్ఐ మార్క్ కలిగిన విద్యుత్



వైర్లను మాత్రమే ఇందుకు వాడాలని కోరారు. వినాయక నిమజ్జనాల రూట్లు అన్ని తనిఖీలు చేయాలని అధికారులకు సూచించారు. విద్యుత్ వైర్లు తెగిపడిన, అత్యవసర పరిస్థితులు ఏర్పడిన వెంటనే 1912 కు కాల్ చేసి విద్యుత్ సిబ్బందికి తెలపాలన్నారు. గాంధీ నగర్‌లో గల వినాయకుల తయారీ కేంద్రాన్ని విద్యుత్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ట్రాన్స్ కో డిఈ రాజన్న, ఏడీఈ రవివర్మతో పాటు ఏఈలు, సబ్ ఇంజనీర్లు పాల్గొన్నారు.



## వినియోగదారులకు నాణ్యమైన
# మందులు అందించాలి
### కెమిస్ట్, డ్రగ్గిస్టు యూనియన్ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ రావు

**లక్షెట్టిపేట, ఆగస్టు 20 (ప్రభాత సమాచారం)**
అనారోగ్యంతో ఉన్న రోగులకు నాణ్యమైన మందులు అందించాల్సిన బాధ్యత ప్రతీ మెడికల్ షాపు యజమానిపై ఉంటుందని కెమిస్ట్, డ్రగ్గిస్టు యూనియన్ జిల్లా అధ్యక్షులు మోటూరి చంద్రశేఖర్ రావు అన్నారు. బుధవారం స్థానిక విశ్రాంతి భవనంలో మండల కెమిస్ట్, డ్రగ్గిస్ట్ యూనియన్ సర్వసభ్య సమావేశంలో ముఖ్యఅతిథిగా మోటూరి చంద్రశేఖర్రావు హాజరై మాట్లాడారు. నూతనంగా ఎన్నికైన జిల్లా యూనియన్ నాయకులను మండల యూనియన్ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అనారోగ్యంతో ఉన్న వారికి ఉత్తమ సేవలు అందించి నాణ్యమైన మందులు అందించి వారికి సహాయం అందజేయాలన్నారు. ఫార్మసిస్టు పర్యవేక్షణలో మాత్రమే మందులను అమ్మాలని, నార్కోటిక్ డ్రగ్స్ అమ్మరాదని, యాంటీబయాటిక్ మందులు డాక్టర ప్రిస్కిప్షన్తో మాత్రమే అమ్మాలని ఆయన సూచించారు. మందులు మనుషుల జీవితాలను కాపాడుతాయని, కావున వాటిని అందించే సమయంలో జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. మందుల షాపులను ఎల్లప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని, గడువు తీరిన మందులను విడిగా ఉంచి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు.

# వర్షాలకు దెబ్బతిన్న రోడ్లు, వంతెనల మరమ్మతులకు సింగరేణి అధికారుల చర్యలు షురూ

**తాండూర్, ఆగస్టు 20 (ప్రభాత సమాచారం)**
నర్సాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న రోడ్లు, వంతెనల సమస్యను పరిష్కరించేందుకు సింగరేణి యాజమాన్యం యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టింది. కాంగ్రెస్ మంచిర్యాల జిల్లా ఉపాధ్యక్షుడు సూరం రవీందర్ రెడ్డి, ఐఎన్టీయూసీ బెల్లంపల్లి ఏరియా ఉపాధ్యక్షుడు పేరం శ్రీనివాస్ నేతృత్వంలో పలువురు నాయకులు సింగరేణి బెల్లంపల్లి ఏరియా జీఎం విజయభాస్కర్ రెడ్డిని కలిసి రోడ్లు, బ్రిడ్జిల సమస్య తీవ్రతను వివరించారు. సానుకూలంగా స్పందించిన జీఎం ఆదేశాల మేరకు గోలేటి ఏరియా వర్క్ షాప్ ఏజీఎం కృష్ణమూర్తి, ఎస్ఈ నరేష్, బీపీఏ ఓసీపీ-2 మేనేజర్ మహేష్‌లు భీమన్న వాగు, లచ్చుగూడెం వాగులను పరిశీలించారు. అత్యవసరంగా సమస్యలను పరిష్కరించేవిధంగా లచ్చుగూడెం వద్ద ఇనుప బ్రిడ్జిని త్వరితగతిన ఏర్పాటు చేసేలా చూస్తామని కృష్ణమూర్తి పేర్కొన్నారు. భీమన్నవాగులో భారీగా పేరుకుపోయిన పూడికను నీటి ప్రవాహం తగ్గగానే తొలగిస్తామన్నారు. పూడిక తొలగిస్తే బ్రిడ్జి సమస్య ఉండబోదన్నారు. ఈ సమస్యలను వెంటనే పరిష్కరించేలా అన్ని రకాల చర్యలు చేపడతామని అధికారులు హామీ ఇచ్చారు. సింగరేణి అధికారుల వెంట సింగిల్ విండో మాజీ అధ్యక్షులు దామోదర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి జగదీశ్, పర్బత్ రావు, మాణిక్ రావు, భగవంత్ రావు, గంగు పటేల్, గంగు, శంకర్, అమృత్ రావు, పర్బత్ రావు, తిరుపతి, రాజం, సుంగు తదితరులున్నారు.



# పాత నేరస్తుల బైండోవర్

**బెల్లంపల్లి, ఆగస్టు 20 (ప్రభాత సమాచారం)**
బెల్లంపల్లి పట్టణంలోని టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో నలుగురు పాత నేరస్తులను బుధవారం తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్లు టూ టౌన్ ఎస్సై చిలుముల కిరణ్ కుమార్ తెలిపారు. గత సంవత్సరం వినాయక నిమజ్జనం సందర్భంగా గొడవలకు కారణమైన వ్యక్తులను పోలీస్ స్టేషన్ కు పిలిచి కౌన్సెలింగ్ ఇచ్చినట్లు తెలిపారు. ఈసారి గణేష్ నిమజ్జనం శోభాయాత్రలో ఎలాంటి గొడవలకు పాల్పడవద్దని, శాంతియుతంగా పండుగ వేడుకలను జరుపుకోవాలని తెలిపినట్లు చెప్పారు. అదేవిధంగా పోలీసు శాఖ సూచనలను ప్రతి ఒక్కరు పాటించాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్సై కిరణ్ కుమార్ చెప్పారు. శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా పోలీసులకు సహకరించాలన్నారు.

# సమస్యల పరిష్కారానికి చర్యలు : కలెక్టర్ రాజర్షి షా

నార్నూర్, ఆగస్టు 20 (ప్రభాత సమాచారం)

నార్నూర్ చాలా కాలంగా తాగు నీటి సౌక ర్యం లేక ఇబ్బంది పడుతున్న సుంగాపూర్ గ్రామ ప్రజల సమస్యను అందరి సహకారంతో పరిష్కరిం చామని కలెక్టర్ రాజర్షి షా అన్నారు. బుధవారం మండలంలోని సుంగాపూర్ గ్రామంలో తాగునీటీ ట్యాంకును ప్రారంభించారు. ఏళ్ళు గడిచిన సుంగాపూర్ ఆదివాసీ ప్రజల తాగు నీటి కష్టాలను గుర్తించి ఆర్ డబ్ల్యూ ఎస్, అటవీ శాఖ, విద్యుత్ శాఖ, గ్రామ ప్రజలు మరియు వివిధ శాఖల అధికా రులు సమన్వయంతో కృషి చేయడం వల్ల సమస్య పరిష్కారం అయిందని అభినందించారు. అంతకు ముందు 500 మోదుగు చెట్ల మొక్కలను నాటారు. ఆర్థిక పురోగతి కొరకు ఆదాయ వనరులు సృష్టిం చుకోవాలని సూచించారు. మహిళా సంఘాలను ఏర్పాటు చేసి ప్రభుత్వం అందిస్తున్న వడ్డీ లేని రుణాలు పొందాలని అన్నారు. తమకు తెలిసిన రంగంలో నైపుణ్యాలను ప్రదర్శించాలన్నారు. అనంతరం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో ప్రయోగశాలను ప్రారంభించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. కార్యక్రమంలో ఐటీడీఏ పీవో ఖుష్బు గుప్తా, సబ్ కలెక్టర్ యువరాజ్ మర్మాట్, డిఎస్ఓ, ఆర్ డబ్ల్యూ ఎస్ డిఈ శ్రీనివాస్, అధికారులు ప్రజా ప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.







## రాజీవ్ గాంధీ జయంతి

ఖానాపూర్, ఆగస్టు 20 (ప్రభాత సమాచారం)

ఖానాపూర్ మండల కేంద్రంలోని మార్కెట్ యార్డ్‌లో మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి ఘనంగా నిర్వహించారు. అనంతరం మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహానికి నివాళులర్పించి పుష్పాంజలి ఘటించారు. భారతదేశాన్ని సన్మార్గంలో నడిపించిన మహానుభావుడు మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ అని మార్కెట్ వైస్ చైర్మన్ అబ్దుల్ మజీద్, మాజీ మున్సిపల్ చైర్మన్ రాజుర సత్యం కొనియాడారు. ఇక రాజీవ్ గాంధీ దేశ ప్రధానిగా ఐటి, విద్య, టెలికాం, రక్షణ, వాణిజ్య, సంస్కరణలు ప్రవేశ పెట్టారు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ తోట సత్యం, పిఎసిఎస్ చైర్మన్ ఇప్ప సత్యనారాయణ రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కావాలి సంతోష్, అంకం రాజేందర్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, గ్రామ ప్రజలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ గాంధీ సేవలు మరువలేనివి



తాండూర్, ఆగస్టు 20 (ప్రభాత సమాచారం)

మండల కేంద్రంలోని ఐబీలో బుధవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండి ఈసా, మాజీ జడ్పీటీసీ బాణయ్య, సింగిల్ విండో డైరెక్టర్ మాసాడి తిరుపతి నాయకులు వెంకటస్వామి, కళ్యాణ్, శ్రీధర్, పాపయ్య, తిరుపతి గట్టయ్య, పవన్, బాబా, చాంద్ ఖాన్ పాల్గొన్నారు.

## గ్రామస్థులు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

నార్నూర్, ఆగస్టు 20 (ప్రభాత సమాచారం)

వర్షాకాలంలో వచ్చే వ్యాధులను అరికట్టేందుకు గ్రామాల్లో నిర్వహించే వైద్య శిబిరాలను గ్రామస్థులు సద్వినియోగం చేసుకోవాలని నార్నూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ జితేంద్ర రెడ్డి కోరారు. మండలంలోని మహాగాన్ సెక్కుగూడ గ్రామంలో నిర్వహించిన వైద్య శిబిరంలో ఆయన పాల్గొని పలు సూచనలు చేశారు. వర్షాలు కారణంగా ప్రజలు జాగ్రత్తలు వహించాలని, అత్యవసరమైతేనే బయటకు వెళ్లాలని తెలిపారు. వర్షాకాలం వ్యాధులపై ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు వహించాలన్నారు. ఇంటి పరిసరాల్లో నీటిని నిలువ ఉంచకూడదని, పరిశుభ్రత పాటించాలని, కాచిన వేడి నీళ్లను మాత్రమే తాగాలని కోరారు. కార్యక్రమంలో సీహెచ్‌వో లక్ష్మి, హెచ్ఈవో తులసి దాస్, పీహెచ్ఎన్ సుశీల, హెల్త్ సూపర్ వైజర్లు చౌహాన్ చరణ్ దాస్, సతవ్వా, గణేష్ కుమారి, ఎంఎల్‌హెచ్‌పీ హేమ బిందు, ప్రియంక, ఏఎన్ఎం జంగు, ఈశ్వరి, హెల్త్ అసిస్టెంట్, కైలాష్, జవహర్, గోకుల్, దినేష్ పాల్గొన్నారు.



## విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు



తాండూర్, ఆగస్టు 20 (ప్రభాత సమాచారం)

జిల్లాలోని ఎంపీవోలు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు విధుల్లో నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని మంచిర్యాల జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు అన్నారు. మండలంలోని రేచిని, గోపాల్ నగర్, తాండూర్ గ్రామ పంచాయతీలను బుధవారం డిపిఓ ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. భారీ వర్షాల వలన గ్రామాల్లో క్లోరినేషన్ పనులు చేపట్టాలని, మురికి కాలువలు, పరిసరాలు పరిశుభ్రంగా ఉండే విధంగా ప్రతిరోజు పారిశుద్ధ్య పనులు చేపట్టాలని ఆదేశించారు. నల్లాల ద్వారా పరిశుభ్రమైన నీటిని సరఫరా చేయాలని సూచించారు. అనంతరం మండల కేంద్రంలోని గ్రంథాలయాన్ని, పలు అంగన్వాడి కేంద్రాలను ఆయన తనిఖీ చేశారు. ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహిస్తున్న వార్డుల స్థాయి ఓటర్ మ్యాపింగ్ పక్రియ, గ్రామ పంచాయతీ అవార్డ్స్ డేటాను పరిశీలించారు. డిపిఓ వెంట తాండూర్ ఎంపీ ఓ అనిల్ కుమార్, కార్యదర్శులు శ్రీనివాస్, లక్ష్మణ్, దివాకర్, కుమారస్వామి, కిషోర్ ఉన్నారు.

## నిరుపేదలకు వరం ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్

ముథోల్, ఆగస్టు 20 (ప్రభాత సమాచారం)

పేద ప్రజల ఆరోగ్యానికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని మాజీ ఎంపిపి అయిషా అఫ్రోజ్ ఖాన్ అన్నారు. నియోజకవర్గ కేంద్రమైన ముథోల్‌కు చెందిన షేక్ అహ్మద్ ఖురుషి సిఎం సహాయ నిధి కింద మంజూరైన 36వేయిల 500 రుపాయల చెక్కును బుధవారం అందజేశారు. ఈసందర్భంగా మాట్లాడారు. ఆరోగ్య భద్రత కోసం ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందన్నారు. సిఎం సహాయ నిధి చెక్కు మంజూరు కు కృషి చేసిన సిఎం రేవంత్ రెడ్డి, జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, మాజీ ఎమ్మెల్యే విఠల్ రేడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ మాజీ ఉపాధ్యాక్షుడు ఎజాజుద్దీన్, కాంగ్రెస్ నాయకులు అభిహుస్సేన్,వాకరాజహార్,ఇమ్రాన్ ఖాన్, ఖురిషి, ముజాహిద్ తదితరులు పాల్గొన్నారు.





## విద్యుత్ వినియోగదారుల సమస్యలను యుద్ధప్రాతిపదికన పరిష్కరించేందుకు చర్యలు

నెన్నెల, ఆగస్టు 20 (ప్రభాత సమాచారం)

విద్యుత్ వినియోగదారుల సమస్యలను యుద్ధప్రాతిపదికన పరిష్కరించేందుకు అన్న చర్యలు తీసుకుంటున్నామని ఎన్‌పీడీసీఎల్ సభ్యులు సలాంధ్ర రామకృష్ణ, లకావత్ కిషన్ అన్నారు. బుధవారం మంచిర్యాల జిల్లా నెన్నెల మండల కేంద్రం రైతువేదికలో విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదికను నిర్వహించారు. నాలుగు మండలాలకు చెందిన వినియోగదారులు ఈ కార్యక్రమంలో పాల్గొని పలు ఫిర్యాదులు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినియోగదారులకు ఎప్పటికప్పుడు సమస్యలను తీర్చడానికి వేదికలు ఏర్పాటు చేశామని అన్నారు. వ్యవసాయ విద్యుత్ కనక్షన్లను ప్రభుత్వ ఆదేశాల మేరకు అందిస్తామన్నారు. గృహ వినియోగదారులకు ఉన్న ఇబ్బందులు కూడా తీరుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి డివిజనల్ ఇంజనీర్ బానోతు రాజన్న, అడిషనల్ డివిజనల్ ఇంజినీర్ ఎంబడి రవికుమార్, అసిస్టెంట్ ఇంజినీర్లు, సబ్ ఇంజినీర్లు, వినియోగదారులు పాల్గొన్నారు.

## విద్యుత్ అధికారుల పొలం బాట

లక్షెట్టిపేట, ఆగస్టు 20 (ప్రభాత సమాచారం)

రైతుల సమస్యలను క్షేత్రస్థాయిలోనే తెలుసుకొని పరిష్కరించేందుకు విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని వెంకట్రావుపేట గ్రామంలో పొలంబాట నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు విద్యుత్ సిబ్బంది కలిసి వంగిన పోల్స్ సరి చేయడం ట్రాన్స్ఫార్మర్ల వద్ద ఎర్తింగు మరియు లూస్ లైన్స్ సరిచేశారు. ఈ సందర్భంగా ఏఈ గణేష్ మాట్లాడుతూ రైతులు పొలాలలోని మోటార్లకు కెపాసిటర్లు అమర్చుకోవాలి దాని ద్వారా నాణ్యమైన విద్యుత్ అందుతుందన్నారు. నాణ్యమైన విద్యుత్ అందిచడమే తమ లక్ష్యమన్నారు. కార్యక్రమంలో రవి కుమార్, సతీష్ సిబ్బంది పాల్గొన్నారు.



## గ్రామాల్లో పారిశుధ్యంపై నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

### డీపీవో వెంకటేశ్వర్ రావు

తాండూర్, ఆగస్టు 20 (ప్రభాత సమాచారం)

జిల్లాలోని పంచాయతీ అధికారులు, కార్యదర్శులు విధుల్లో అలసత్వం వహిస్తూ పారిశుధ్యంపై నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని మంచిర్యాల జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు హెచ్చరించారు. మండలంలోని రెచిని, గోపాల్ నగర్, తాండూర్ గ్రామ పంచాయతీలను డీపీవో ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. కాలనీల్లో పర్యటించి పారిశుధ్యపనుల నిర్వహణను పరిశీలించారు. తాండూర్ గ్రామపంచాయతీ పరిధిలో పర్యటించిన ఆయన పలు వీధుల్లో పేరుకుపోయిన చెత్త అపరిశుభ్రమైన వాతావరణాన్ని గమనించి పంచాయతీ కార్యదర్శి దొండ దివాకర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్ని గ్రామాల్లో క్లోరినేషన్ పనులు చేపట్టాలని, మురుకి కాలువలు, పరిసరాలు పరిశుభ్రంగా ఉండే విధంగా ప్రతిరోజు పారిశుధ్య పనులు చేపట్టాలని సూచించారఉ. పరిశుభ్రమైన నీటిని ప్రజలకు అందించాలని ఆదేశించారు. చెత్తను బయట వేసే దుకాణదారులకు వెంటనే నోటీసులు జారీ చేయాలని అన్నారు. మండల కేంద్రంలోని గ్రంథాలయాన్ని, పలు అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేశారు. ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహిస్తున్న వార్డుల స్థాయి ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియ, గ్రామపంచాయతీ అవార్డ్స్ డేటాను పరిశీలించారు. డీపీవో వెంట ఎంపీవో అనిల్ కుమార్, కార్యదర్శులు దివాకర్, శ్రీనివాస్, లక్ష్మణ్, పంచాయతీ, కుమారస్వామి, కిషోర్ ఉన్నారు.



# విద్యార్థులు చదువుపై దృష్టి సారించాలి

## ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు





**జైనూర్, ఆగస్టు 20 (ప్రభాత సమాచారం)**

ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకుంటూ విద్యార్థులు చదువుపై దృష్టి సారించాలని ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. మండలంలోని మార్లవాయి బాలుర ఆశ్రమోన్నత పాఠశాలలో మంత్రి జూపల్లి కృష్ణారావు విద్యార్థులు, కలెక్టర్ వెంకటేష్ దోత్రే, మాజీ మంత్రి ఐకేరెడ్డి, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు, మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, ఆదిలాబాద్ పార్లమెంట్ ఇన్‌చార్జీ ఆత్రం సుగుణక్కతో కలిసి అల్పాహారం చేశారు. మంత్రి జూపల్లి కృష్ణారావ్ విద్యార్థులకు భోజనం వడ్డించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేసేందుకు చర్యలు తీసు కుంటుందని అన్నారు. వాటిని సరియైన రీతీలో సద్విని యోగం చేసుకోవాలని కోరారు. అంతకు ముందు హైమన్ డార్ఫ్ దంపతుల సమాధుల వద్ద మంత్రి నివాళులు అర్పించారు. ఆయన వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ కుడిమెత విశ్వనాథ్‌రావ్, మాజీ సర్పంచ్ కనక ప్రతిభ, కాంగ్రెస్ పార్టీ నాయకులు అంబాజీ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అబ్దుల్ ముకీద్, సీఐ రమెష్, ఎస్సై రవికుమార్, దేవరావ్, మాజీ ఉపసర్పంచ్ సావిత్రి బాయి తదితరులు పాల్గొన్నారు.

**అధికారులపై ఆగ్రహం...**

మండలంలోని మార్లవాయి ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులు పాఠాలు తప్పుడా చదువడంతో విద్యాశాఖ అధికారులపై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉదయం అల్పాహారం తీసుకున్న అనంతరం మంత్రి విద్యార్థులకు గణిత శాస్త్రంలో ప్రశలు అడిగారు. పాఠాలను చదివిపించారు. కానీ విద్యార్థులు పాఠాలు చదడానికి తడబడ్డారు. కొందరు తప్పులు చదువుతుండడంతో మంత్రి అధికారులపై సీరియస్ అయ్యారు. విద్యార్థుల చదువు కోసం ప్రభుత్వం కోట్ల రుపాయలు ఖర్చు చేస్తుందని అన్నారు. ఇక్కడేమో విద్యార్థులు సరిగ్గా పాఠాలు చదవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆనంతరం గ్రామస్థులతో మంత్రి సమావేశమై సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మార్లవాయిలో నెలకొన్న సమస్యలు పరిష్కరిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే కోవ లక్ష్మితో కలిసి పులాజీబాబా జయంతి కర పత్రాలను విడుదల చేశారు.



### జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు

# ఇవ్వాలని మంత్రికి వినతి

### అనుకూలమైన స్థలాన్ని గుర్తించాలని జిల్లా కలెక్టర్‌కు సూచించిన మంత్రి జూపల్లి

**ఆసిఫాబాద్, ఆగస్టు 20 (ప్రభాత సమాచారం)**

జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని బుధవారం జిల్లా కేంద్రానికి వచ్చిన జిల్లా ఇన్చార్జి మంత్రిని జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా ఇంచార్జీ మంత్రి జూపల్లి కృష్ణారావుకు టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి అబ్దుల్ రహమాన్, ఎస్ సంపత్ కుమార్ మాట్లాడుతూ, జర్నలిస్టులు చాలీచాలని వేతనాలతో జీవితాలు గడుపుతూ ప్రభుత్వానికి ప్రజలకు వారథిగా నిలుస్తూ సేవలందిస్తున్నారని తెలిపారు. జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని మంత్రిని కోరారు. సానుకూలంగా స్పందించిన మంత్రి జిల్లాలోని అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇచ్చేందుకు అనుకూలమైన స్థలాన్ని గుర్తించాలని జిల్లా కలెక్టర్‌కు సూచించారు. ప్రకాష్ గౌడ్, ప్రెస్‌క్లబ్ అధ్యక్ష కార్యదర్శి వేణుగోపాల్, శ్రీనివాస్, జిల్లా నాయకులు కృష్ణంరాజు, నగరే తారు, సతీష్, సురేష్ పాల్గొన్నారు.

# సోనాలలో గ్రంథాలయం ఏర్పాటు చేస్తాం

### జిల్లా గ్రంథాలయం సంస్థ చైర్మన్ మల్లెపూల నర్సయ్య

**బోథ్, ఆగస్టు 20 (ప్రభాత సమాచారం)**



నూతనంగా ఏర్పడిన సోనాల మండల కేంద్రంలో గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయాలనీ ఏఐసీసీ విచార్ విభాగ్ కోఆర్డినేటర్ తుల అరుణ్ విన్నపం మేరకు బుధవారం సోనాల మండలంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ మల్లెపూల నర్సయ్య పర్యటించారు. గ్రంథాలయ ఏర్పాటుకై స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్మన్ నర్సయ్య మాట్లాడుతూ, తొందర్లోనే నిధులు కేటాయించి సోనాల మండల కేంద్రంలో గ్రంథాలయాన్ని ఏర్పాటు చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో రాజేశ్వర్ నాయకులు పోతన్న, రమేష్, పోశెట్టి, భోజన్న, అమృత్, అనిల్, వినోద్, ఇస్రు పటేల్, రాము, బాపూరావు, మాధవరావు పటేల్, రాందాస్, గంగాధర్, చెట్ల పెల్లి సుదీర్, జ్ఞానేశ్వర్, ముండే శ్రీధర్ పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీ సేవలు మరువలేనివి



**ఆదిలాబాద్, ఆగస్టు 20 (ప్రభాత సమాచారం)**

మాజీ ప్రధానమంత్రి, దివంగత రాజీవ్ గాంధీ పార్టీ కోసం చేసిన సేవలు ఎన్నటికీ మరువలేనివని యువజన కాంగ్రెస్ ఆదిలాబాద్ అసెంబ్లీ ఉపాధ్యక్షుడు సామ రూపేష్ రెడ్డి అన్నారు. బుధవారం ఆదిలాబాద్ లోని ప్రజాసేవ భవన్ లో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 81వ జయంతి వేడుకలను కాంగ్రెస్ శ్రేణుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి, కేక్ కట్ చేసి రాజీవ్ గాంధీ అమరహై అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా రూపేష్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రధాన మంత్రిగా ఉన్న కాలంలో భారత రత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ ఎన్నో సంస్కరణలు ప్రవేశ పెట్టి దేశాన్ని ప్రగతి పథంలో పయనింప చేసారని అన్నారు. దేశంలో టెక్నాలజీ, టెలికమ్యూనికేషన్ రంగాలను ప్రవేశపెట్టి సాంకేతిక, సమాచార విప్లవ పితామహుడిగా పేరు గడించారని సేవలను కొనియాడారు. యువతకు 18 యేళ్లకు ఓటు హక్కు కల్పించిన మహానుభావుడు రాజీవ్ గాంధీ యేనని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ దిగంబరావ్ పాటిల్, పార్టీ పట్టణ అధ్యక్షులు గుడిపల్లి నగేష్, సీనియర్ నాయకులు గిమ్మ సంతోష్ రావు, జాఫర్ అహ్మద్, శ్రీ లేఖ, అలంరూప తదితరులున్నారు.



### కొండా లక్ష్మణ్ బాపూజీ

# విగ్రహం ఏర్పాటు చేస్తాం

### మంత్రి జూపల్లి కృష్ణారావు

**ఆసిఫాబాద్, ఆగస్టు 20 (ప్రభాత సమాచారం)**

జిల్లా కేంద్రంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం తన సొంత నిధులతో ఏర్పాటు చేస్తానని రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. జిల్లా పర్యటనకు వచ్చిన ఆయనకు పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం ఏర్పాటు చేయడంతో పాటు సీఎం రేవంత్ రెడ్డి మెడికల్ కళాశాలకు కొండ లక్ష్మణ్ బాపూజీ పేరు ప్రకటించారని, ఇప్పటివరకు నేను బోర్డు ఏర్పాటుచేయలేదని వెంటనే నేమ్ బోర్డు ఏర్పాటు చేయాలని మంత్రికి వినతిపత్రం అందజేశారు. స్పందించిన మంత్రి తన సొంత నిధులతో కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. మెడికల్ కళాశాలకు ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ బోర్డు ఏర్పాటు చేయాలని కలెక్టర్ వెంకటేష్ దోత్రేకు సూచించారు.

# పర్యావరణాన్ని కాపాడాలి

**బోథ్, ఆగస్టు 20 (ప్రభాత సమాచారం)**

పర్యావరణ పరిరక్షణ కోసం ప్లాస్టికేతర వస్తువులనే ఉపయోగించాలని ఏఐసీసీ విచార్ విభాగ్ రాష్ట్ర కోఆర్డినేటర్ అరుణ్ పేర్కొన్నారు. బుధవారం సోనాల మండల కేంద్రంలో జరిగిన వారసంతలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ప్లాస్టికేతర బ్యాగులనే వాడాలంటూ అవగాహన కల్పిస్తు, ప్లాస్టిక్ రహిత బ్యాగులను పంపిణీ చేశారు. ప్లాస్టిక్ పర్యావరణాన్ని నాశనం చేస్తుందన్నారు. ప్లాస్టిక్ ఉపయోగం వల్ల నీరు భూమిలో పర్యావరణ సమతుల్యాన్ని దెబ్బతీస్తుందన్నారు.



# నవభారత్ సాక్షరత ఉల్లాస్ శిక్షణ కార్యక్రమం

**బెజ్జూర్, ఆగస్టు 20 (ప్రభాత సమాచారం)**

బెజ్జూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం నవభారత్ సాక్షరత ఉల్లాస్ మండల స్థాయి శిక్షణ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించడం జరిగిందని మండల విద్యాధికారిని సునీత తెలిపారు. అక్షరాస్యతలేని బడి మానేసిన యువతి యువకుల కోసం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించేందుకు ఈ శిక్షణ కార్యక్రమం దోహదపడుతుందన్నారు. చదువుకుందాం రండి చదువు నేర్పుదాం పదండి అంటూ విద్యావంతులు నిరక్షరాస్యులకు అక్షరాలు నేర్పి అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని ఉద్దేశంతో శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. శిక్షణ పొందిన వారు గ్రామస్థాయిలో నిరక్షరాశులను గుర్తించి అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో మండల విద్యాధికారిణి సునీత ,ఏపీఎం ఐ కెపి సిబ్బంది ప్రభుత్వ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# సమస్యల పరిష్కారానికి మంత్రికి వినతులు

## సమస్యలను వివరించిన జైనూర్ మార్కెంట్ కమిటీ చైర్మన్ కుడ్మెత విశ్వనాథ్



**జైనూర్, ఆగస్టు 20 (ప్రభాత సమాచారం)**
గిరిజన ప్రాంతంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని జైనూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడిమెత విశ్వనాథ్‌రావ్, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు, మండల నాయకులతో కలిసి బుధవారం మంత్రి జూపల్లి కృష్ణారావుకు వినతి పత్రం అందజేశారు. ఆసిఫాబాద్ నుంచి జైనూరు మీదుగా ఉట్నూరు వరకు వెళ్లే ప్రధాన రోడ్డుపై గుంతలు ఏర్పడ్డాయని, మరమ్మతుల చేపట్టేల చర్యలు తీసుకోవాలని కోరారు. జైనూరు పీహెచ్‌సీలో వైద్య పోస్టులను భర్తీ చేసి మెరుగైన వైద్యం అందించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.

జామ్ని నుంచి పంగిడి, ధబోలి, పాట్నాపూర్, చోరెప్పల్లి, జాములధారా రోడ్డుకు మరమ్మతు కోసం నిధులు మంజురు చేయాలని వారు కోరారు. కెరమెరి మండల కేంద్రంలో బుధవారం జిల్లా ఇన్‌చార్జీ మంత్రి జూపల్లి కృష్ణారావు బస్టాండ్ ప్రాంతంలోని గాంధీ, జ్యోతిబాపూలే, సావిత్రిబాయి పూలే విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం సాకడ ఎక్స్ రోడ్డు వద్ద గిరిజనుల ఆరాధ్య దైవం కుమరం భీం విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఆసిఫాబాద్ నియోజకవర్గంలోని జైనూర్, సిర్పూర్ (యూ), లింగాపూర్ మండలాల్లో నెలకొన్న సమస్యల పరిష్కరించాలని కోరుతూ బుధవారం మండలంలోని మార్లవాయి గ్రామంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జి మంత్రికి ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కుతో కలిసి జైనూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడ్మెత విశ్వనాథ్ రావ్, మండల పార్టీ అధ్యక్షుడు అబ్దుల్ ముఖీద్, మండల నాయకులు వినతి పత్రం అందజేశారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు గుంతలు ఏర్పడి మరమ్మతులకు నోచుకోక పోవడంతో అనేక అవస్థలు పడుతున్నారని ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారాని 70కిలో మీటర్ల మేర దారిపొడవునా గుంతలు ఏర్పడినట్లు తెలిపారు. మరమ్మతులకు చర్యలు తీసుకోవాలని కోరారు. జైనూర్ ప్రభుత్వ ఆసు పత్రిలో మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకో వాలని పూర్తి స్థాయిలో వైద్యులను, సిబ్బం దిని నియమిం చాలని కోరగా మంత్రి సానుకూలంగా స్పందించారు. సమ స్యలు పరిష్కారానికి చర్యలు తీసుకుం టామని హామీ ఇచ్చా రు. ఆయన వెంట ఎమ్మెల్సీ దండె విఠల్, మాజీ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, మాజీ ఏఎంసీ చైర్మన్ మునీర్ అహ్మద్ తదితరులు ఉన్నారు.



## పారిశుద్ధ్యం నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలి

### జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వరరావు

**బెల్లంపల్లి, ఆగస్టు 20 (ప్రభాత సమాచారం)**
వర్షాలు తీవ్రంగా కురుస్తున్న నేపథ్యంలో గ్రామాలలో పారిశుద్ధ్యం పట్ల నిర్లక్ష్యంగా వహిస్తే పంచాయతీ కార్యదర్శులపై చర్యలు తప్పవని జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వరరావు హెచ్చరించారు. బుధవారం బెల్లంపల్లి మండల పరిషత్ కార్యాలయంలో అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో పాల్గొని మాట్లాడారు. మండలంలోని నర్సరీలలో మొక్కల పెంపకం, పారిశుద్ధ్య నిర్వహణ తీరు, గ్రామాల వారీగా ఓటర్ల జాబితా తయారీపై పంచాయతీ కార్యదర్శులను అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా పారిశుధ్యంపై నిర్లక్ష్యం వహిస్తే ఊరుకునేది లేదని అన్నారు. గ్రామాల్లో ఎక్కడ కూడా నీరు నిలువ ఉండకుండా చూడాలని కోరారు. దోమల నివారణపై ప్రత్యేకమైన దృష్టి పెట్టాలన్నారు. సాయంత్రం వేళల్లో ఫాగింగ్ చేయించాలని సూచించారు. గ్రామాలలో ఓటర్ల ముసాయిదా జాబితాను నాలుగు రోజుల్లో సిద్ధం చేయాలని పంచాయతీ అధికారులను డిపిఓ ఆదేశించారు. ప్రభుత్వం పంచాయతీ ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉందని, ఎప్పుడు నిర్వహించినా అందుకు అధికారుల సిద్ధంగా ఉండాలన్నారు. నర్సరీలలో మొక్కల పెంపకం, సంరక్షణ పట్ల శ్రద్ధ వహించాలని కోరారు.

## పుష్కర ఘాట్‌ల వద్ద ప్రమాదాలు జరగకుండా చూడాలి

**సోన్, ఆగస్టు 20 (ప్రభాత సమాచారం)**
గోదావరి పరిహాక ప్రాంతంలో నీరు ఉధ్రుతంగా ప్రవహిస్తున్న నేపథ్యంలో పుష్కర ఘాట్‌ల వద్ద ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ జిల్లా ఎస్పీ జానకి షర్మిల తెలిపారు. బుధవారం నిర్మల్ జిల్లాలోని సోన్ మండల కేంద్రంలో గల గోదావరి పుష్కర ఘాటుకు సందర్శించి అక్కడ వరద పరిస్థితిని తెలుసుకున్న ఆమె భక్తులు ఎవరూలోనికి వెళ్లకుండా సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని రక్షణ కల్పించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ రాకేష్ మీనా ఆర్డీవో రత్న కళ్యాణి రెవిన్యూ అధికారి మల్లేష్ పోలీస్ సిబ్బంది ఉన్నారు.



## బీసీల సత్యాగ్రహ దీక్షను విజయవంతం చేయండి



**నిర్మల్, ఆగస్టు 20 (ప్రభాత సమాచారం)**
బీసీ రిజర్వేషన్లను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ..ఈనెల 25న హైదరాబాద్ లోని ఇందిరాపార్క్ వద్ద రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య చేపట్టనున్న బీసీల సత్య గ్రహ దీక్షను విజయవంతం చేయాలని బీసీ కులాల ఉద్యమ పోరాట సంఘం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కన్వీనర్ కోడూరి చంద్రయ్య పిలుపునిచ్చారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ వద్ద మాట్లాడారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తూ.. రాష్ట్ర ప్రభుత్వ ముందుకు వెళ్లాలని డిమాండ్ చేశారు. రిజర్వేషన్లు అమలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఘర్షణ పద్ధతిలో కాకుండా ప్రత్యామ్నాయ పద్ధతి ఆలోచించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వంతో చర్చించి రిజర్వేషన్లు అమలయ్యే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు లేకుండా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తే అధికార కాంగ్రెస్ పార్టీకి బీసీలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసే వరకు పోరాటం చేయడం జరుగుతుందన్నారు. జిల్లా నుంచి పెద్ద ఎత్తున బీసీలందరూ.. సత్యాగ్రహ దీక్షకు కదిలి రావాలని పిలుపునిచ్చారు.



## ఎస్పీఎంలో ఎన్నికలు నిర్వహించాలని మంత్రికి వినతి

**కాగజ్‌నగర్, ఆగస్టు 20 (ప్రభాత సమాచారం)**
సిర్పూర్ పేపర్ మిల్లు (ఎస్పీఎం)లో గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని సిఐటియు ఆధ్వర్యంలో జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావుకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు మాట్లాడుతూ కార్మిక శాఖ అధికారులు ఎన్నికలు నిర్వహించడంలో తీవ్ర జాప్యం చేస్తున్న ఆరోపించారు. ఎన్నికలు లేకపోవడంతో యాజమాన్యం కార్మికుల హక్కులను అమలు చేయడం లేదన్నారు. ఎన్నికలు జరిగే విధంగా చర్యలు తీసుకుంటామని మంత్రి స్పష్టమైన హామీ ఇచ్చారు.

## సీపీఐ మహాసభల్లో జిల్లా నాయకులు



**ఆసిఫాబాద్, ఆగస్టు 20 (ప్రభాత సమాచారం)**
భారత కమ్యూనిస్టు పార్టీ తెలంగాణ నాలుగవ రాష్ట్ర మహాసభలకు జిల్లా నాయకులు హాజరయ్యారు.మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో జరుగుతున్న మహాసభలో రాష్ట్ర నాయకుడు బద్రి సత్యనారాయణ జిల్లాలో విద్యార్థి, యువజన, రైతు, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర కమిటీ దృష్టికి తీసుకువెళ్లారు. ప్రధానంగా పోడు భూముల సమస్య జటిలంగా ఉందని,ప్రభుత్వం విడుదల చేసిన జీవో 49 రద్దు చేయించేందుకు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు.సిర్పూర్ పేపర్ మిల్ కంపెనీలో యువతకు అవకాశాలు దక్కడం లేదన్నారు.

## కాగజ్‌నగర్‌లో బీజేపీకి షాక్

**కాగజ్‌నగర్, ఆగస్టు 20 (ప్రభాత సమాచారం)**
కాగజ్‌నగర్‌లో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొంగ సత్యనారాయణతో పాటు పలువురు నాయకులు బుధవారం పార్టీకి రాజీనామా చేశారు. సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు ఏకపక్ష నిర్ణయాలు, సీనియర్ నాయకులకు విలువ లేకపోవడమే దీనికి కారణమని వారు తెలిపారు. వీరంతా త్వరలో బీఆర్ఎస్ పార్టీలో చేరనున్నట్లు ప్రకటించారు.

## పండుగలను ప్రశాంతంగా జరుపుకోవాలి : బెల్లంపల్లి రూరల్ సీఐ హనూక్

**బెల్లంపల్లి, ఆగస్టు 20 (ప్రభాత సమాచారం)**
పండుగలను ప్రతి ఒక్కరూ ప్రశాంతంగా జరుపుకోవాలని బెల్లంపల్లి రూరల్ సీఐ హనూక్ కోరారు. బెల్లంపల్లి టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం సాయంత్రం శాంతి కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బెల్లంపల్లి రూరల్ సీఐ హనుక్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఏపండుగలు వచ్చిన ప్రజలందరూ కులమత బేధం లేకుండా శాంతియుతంగా జరుపుకోవాలని ఆయన కోరారు, వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు ప్రారంభ నేపథ్యంలో ముందస్తుగా ముస్లిం సోదరులు, హిందూ ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి ఈ శాంతి కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వినాయక చవితి ఉత్సవాలు ముగిసేంతవరకు ప్రతి ఒక్కరు పోలీసు వారి సూచనలు పాటిస్తూ ఎలాంటి అల్లర్లకు పాల్పడకుండా జరుపుకోవాలని సూచించారు. వినాయక చవితి విగ్రహాలు పెట్టేవారు దారికి అడ్డంగా పెట్టకూడదని అలాగే సౌండ్ సిస్టం పోలీసు వారి అనుమతి తీసుకొని నిర్దేశించిన సమయంలో భక్తి పాటలు పెట్టుకోవాలని కోరారు. మసీదులు ప్రార్థన సమయంలో ఒకరికొకరు పోటీ పడకుండా సహకరించుకుంటూ ఆ సమయంలో సౌండ్ సిస్టం తగ్గించుకునే ప్రయత్నం చేయాలన్నారు. అదేవిధంగా ప్రతి మండపం వద్ద సంబంధిత వాలంటీర్లు ఎప్పటికీ అందుబాటులో ఉండాలని ఎలాంటి సాంఘిక కార్యక్రమాలకు పాల్పడవద్దన్నారు. ప్రతి రోజు మా సిబ్బంది ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎస్సై కిరణ్ కుమార్, ముస్లిం మత పెద్దలు, హిందూ ఉత్సవ కమిటీ సభ్యులు, మండపాల నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.



# వయోజనులకు విద్యనందించాలి




**కాగజ్‌నగర్, ఆగస్టు 20 (ప్రభాత సమాచారం)**
గ్రామాల్లో వయోజనులను గుర్తించి వారిని అక్షరాస్యులుగా మార్చాలని జిల్లా వయోజన విద్య కోఆర్డినేటర్ నాగరాజు అన్నారు. సర్‌సిల్క్ ప్రాథమిక పాఠశాల బ్రాంచ్‌లో బుధవారం ఏర్పాటు చేసిన నవభారత్ సాక్షరత కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గ్రామంలోని ఉపాధ్యాయులు, స్వయం సహాయక సంఘం సభ్యుల సమన్వయంతో విజయవంతం చేయాలని సూచించారు. జిల్లా కమ్యూనిటి అధికారి కటకం మధూకర్ మాట్లాడుతూ ఉల్లాస్ కార్యక్రమం ద్వారా గ్రామాల్లోని ఎంపిక చేసిన కార్యకర్తల ద్వారా వయోజనులకు విద్య నేర్పించేట్టు చూడాలన్నారు. ఎంఈవో ప్రభాకర్ మాట్లాడుతూ అక్షరాస్యులైన వయోజనులను దూర విద్య విధానం ద్వారా పదవ తరగతి పరీక్షలు రాయించి వారిని పై చదువులకు వెళ్లేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్లు సుందిళ్ల రమేష్, జిత్తు నాయక్, ఎంఐఎస్ కోఆర్డినేటర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు. కెరమెరి మండలంలోని గ్రామాల్లో వయోజనులను గుర్తించి వారికి విద్యను అందించాలని ఎంఈవో ప్రకాష్ అన్నారు. బుధవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నవ భారత్ సాక్షారతా కార్యక్రమంలో భాగంగా ఉల్లాస్ శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 15 సంవత్సరాల పైబడిన నిరక్ష్యరాస్యులను గుర్తించి వారిని అక్షరాస్యులుగా తీర్చిద్దాలనా న్నరు. నాలుగు నెలలు రెండు వందల గంటలు ఈ కార్యక్రమాన్ని రూపొందించామని తెలిపారు. గ్రామ స్థాయిలో నేటి నుంచి కార్యక్రమాలు రూపొందించాలని తెలిపారు. దహెగాంలో నవభారత్ సాక్షరతా కార్యక్రమంలో భాగంగా మండలంలోని ఉన్నత పాఠశాలలో ఆర్పీలకు, ఉపాధ్యాయులకు ఉల్లాస్‌పై శిక్షణ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఈవో శ్రీనివాస్ పాల్గొని ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు కిషన్‌రావు, శ్రీదేవి, మధుకర్ పాల్గొన్నారు. సిర్పూర్(టి)లో వయోజనులకు, బడిమానిన విద్యార్థులను అక్షరాస్య లుగా తీర్చిదిద్దాలని ఎంఈవో వేణుగోపాలరావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో నవభారత్ సాక్షరతా ఉల్లాసం కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడిమానిన విద్యార్థుల కోసం ఉల్లాసం కార్యక్రమం ప్రారంభించిందన్నారు. కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.



## ఆటో డ్రైవర్స్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడిగా రామ్‌కుమార్

**బెల్లంపల్లి, ఆగస్టు 20 (ప్రభాత సమాచారం)**
బెల్లంపల్లి ఆటో డ్రైవర్స్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడిగా కట్ట రామ్ కుమార్‌ను బుధవారం 9 ఆటోపాయింట్ల కమిటీ సభ్యుల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కన్నెపల్లి, భీమిని, వేమనపల్లి, దహెగాం, కొంచెవెల్లి గ్రామాల ఆటో డ్రైవర్లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా కేశ బోయిన శ్రీనివాసులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. 3 సంవత్సరాల వరకు ఆటో యూనియన్ అధ్యక్షులుగా డ్రైవర్లు తనకు బాధ్యత అప్పజెప్పారని, ఆటో డ్రైవర్ల అభివృద్ధికి, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని నూతన అధ్యక్షునిగా ఎన్నికైన రామ్ కుమార్ తెలిపారు.

## ఆలయంలో సప్తమి వేడుకలు

**కుభీర్, ఆగస్టు 20 (ప్రభాత సమాచారం)**
తానూరు మండల కేంద్రంలోని విఠలేశ్వర ఆలయంలో బుధవారం రథసప్తమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. దేవతా విగ్రహాలకు అభిషేకం నిర్వహించి ఏకతాల భజన కార్యక్రమాలను నిర్వహించినట్టు గ్రామస్తులు తెలిపారు. విట్టల రుకుంబాయి విగ్రహాలకు భక్తులు ప్రత్యేక మొక్కులు చెల్లించుకున్నారు.



# రాజీవ్ గాంధీ ఆశయాలు నెరవేర్చాలి

**ఖానాపూర్, ఆగస్టు 20 (ప్రభాత సమాచారం)**
భారత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ ఆశయాలను నెరవేర్చాలని మాజీ మున్సిపల్ చైర్మన్లు రాజుర సత్యం, అంకం రాజేందర్‌లు అన్నారు. బుధవారం రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు ఖానాపూర్ మార్కెట్ యార్డ్ రాజీవ్ చౌక్‌లో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమంలో రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ తోట సత్యం, మైనార్టీ సెల్ టౌన్ ప్రెసిడెంట్ శౌకత్ పాషా, నాయకులు అమానుల్లా ,రాజేశ్వరి , మీర్జా, షారుఖాన్, శంకర్, లోకిని జూనీ నయీం భాయ్, జహీరుద్దీన్, రాజేందర్,



అయూబ్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ప్రమాదాలు జరగకుండా చర్యలు

## జిల్లా విద్యు శాఖ అధికారి సలియానాయక్



**నిర్మల్, ఆగస్టు 20 (ప్రభాత సమాచారం)**
వినాయక నవరాత్రి ఉత్సవాల్లో విద్యుత్ ప్రమాదాలు జరగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని టీజీ ఎంపీటీసీఎల్ సిఎండి వరుణ్ రెడ్డి ఆదేశించినట్టు జిల్లా విద్యు శాఖ అధికారి సలియానాయక్ తెలిపారు. బుధవారం అన్ని జిల్లాల విద్యాశాఖ అధికారులతో టెలికాన్ఫిడెన్స్ నిర్వహించి ఆ జిల్లాలో ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభాలు విద్యుత్ వైర్లను వెంటనే సరి చేయాలని సూచించినట్టు తెలిపారు. గణేష్ మండపాల నిర్వాకులు తప్పనిసరిగా మండపాల రిజిస్ట్రేషన్ ను విద్యుత్ శాఖకు తెలుపాలని ఆ ప్రాంతంలో విద్యుత్ తీగల వల్ల ప్రమాదం ఉంటే తమ దృష్టికి తేవాలని సూచించినట్టు తెలిపారు. అనుమతి లేకుండా విద్యుత్ వినియోగించడం చట్ట రిత్యా నేరమని విద్యశాఖ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. విద్యుత్ వైర్లపై కుండీలు వేయరాదని విద్యుత్ శోభాయాత్ర నిర్వహించి ప్రదేశాల్లోనూ విధిశాఖ అధికారులు తనిఖీ నిర్వహించి ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# నడిరోడ్డుపై బోల్తా పడ్డ లారీ

**ముథోల్, ఆగస్టు 20 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ – భైంసా జాతీయ రహదారి చాక్పెల్లి సమీపంలో అదుపుతప్పి తౌడు లోడుతో వెళ్తున్నా ఓ లారీ బోల్తా పడిన ఘటన బుధవారం వేకువజామున చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మహారాష్ట్ర జంతుర్ నుండి, దేవరపల్లికి తౌడు లోడ్‌తో వెళ్తున్న లారీ అదుపు తప్పి చాక్పెల్లి సమీపంలో జాతీయ రహదారిపై అడ్డంగా పడిపోయింద



న్నారు. ఈ ప్రమాదంలో డ్రైవర్‌కు స్వల్ప గాయాలు కాగా ప్రమాదం నుండి బయట పడ్డారు. దీంతో అటు వైపుగా వెళు న్న వాహనాలకి కొద్ది మేర ట్రాఫిక్ ఇబ్బంది తప్పడం లేదు. ప్రస్తుతం సంఘటన స్థలానికి పోలీసులు చేరుకున్నారు.

# చరిత్ర సృష్టించిన అక్కాచెల్లెళ్లు.. ఇద్దరికి డాక్టరేట్



**నిర్మల్, ఆగస్టు 20 (ప్రభాత సమాచారం)**
వారిద్దరూ అక్కా చెల్లెళ్లు. ఒకే ఇంటి నుంచి.. ఒకే రోజున వారిద్దరూ ఉస్మానియా యూనివర్సిటీ నుంచి పిహెచ్‌డి డాక్టరేట్స్ అవార్డ్స్ పొందారు. అరుదైన ఈ ఘటనకు ఉస్మానియా యూనివర్సిటీ వేదిక అయింది. ఇస్రో చైర్మన్ నారాయణన్, యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కుమార్ మొలుగూరి చేతుల మీదుగా ఆ అక్కా చెల్లెల్లు ఇద్దరు డాక్టరేట్ పట్టాలు అందుకున్నారు.

**చరిత్ర సృష్టించిన అక్కాచెల్లెళ్లు..**
ఆదిలాబాద్ జిల్లా సోనాల మండల కేంద్రానికి చెందిన అర్ల గంగారం లక్ష్మి కూతుర్లయిన అర్ల భాగ్యలక్ష్మి (తెలుగు) ఉదయ రాణి (చరిత్ర ) విభాగాల్లో ఉస్మానియా యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ పట్టాలు అందుకున్నారు. బాల్యం నుండి ఒకే పాఠశాల, ఒకే కళాశాలలో విద్యనభ్యసించి ప్రతిష్టాత్మక ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి ఇద్దరు సొంత అక్కా చెల్లెళ్లు.. ఒకేసారి పరిశోధనా పట్టాలు పొందడం అరుదైన విషయమే. నిర్మల్ జిల్లా కేంద్రంలోని భాగ్యనగర్ కాలనీలో ఉంటున్న ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ గంగాధర్ సోదరీమణులు డాక్టర్ భాగ్యలక్ష్మి తెలుగులో "అదిలాబాద్ జిల్లా కథలు పరిశీలన" అనే అంశంపై పరిశోధన చేసి డాక్టరేట్ పట్టా పొందగా, ఉదయరాణి చరిత్ర విభాగంలో "టూరిజం పొటె న్షియల్ ఇన్‌నార్త్ తెలంగాణ" అనే అంశంపై పరిశోధన చేసి డాక్టరేట్ పట్టా పొందారు. భాగ్యలక్ష్మి సోషల్ వెల్ఫేర్ డిగ్రీ కళాశాలలో తెలుగు అధ్యాపకురాలిగా, ఉదయరాణి ట్రైబల్ వెల్ఫేర్ కళాశాల సిరిసిల్లలో చరిత్ర అధ్యాపకురాలిగా భోదిస్తున్నారు.



## ఆలయానికి నిర్మాణానికి విరాళం

**ఖానాపూర్, ఆగస్టు 20 (ప్రభాత సమాచారం)**
ఖానాపూర్ మండలంలోని గోసంపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శివాలయానికి గ్రామానికి చెందినకే రాజన్న బుధవారం 75 వేల నగదును విరాళంగా అందజేశారు. ఆలయ కమిటీ సభ్యులకు ఈ నగదును అందించగా దాతలు కమిటీ సభ్యులు సన్మానించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## సీపీఐ మహాసభలకు తరలివెళ్లిన నాయకులు



**బెల్లంపల్లి, ఆగస్టు 20 (ప్రభాత సమాచారం)**
బెల్లంపల్లి నుంచి సీపీఐ రాష్ట్ర నాలుగో మహాసభలకు ఏఐటీయూసీ నాయకులు తరలి వెళ్లారు. భారత కమ్యూనిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర నాలుగో మహాసభలకు నియోజకవర్గం నుంచి బుధవారం ప్రముఖ కమ్యూనిస్టు నాయకులు, రాష్ట్ర సమితి సభ్యులు మిట్టపల్లి వెంకటస్వామి, బొల్లం పూర్ణిమ, జిల్లా కార్యవర్గ సభ్యులు చిప్ప నరసయ్య, దాగం మల్లేష్, బికేఎంయు జాతీయ సమితి సభ్యులు బాపు, పట్టణ కార్యదర్శి రాజమౌళి, మండల కార్యదర్శి లక్ష్మీనారాయణ, సహాయ కార్యదర్శి తిలక్, ఏఐకెఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాజేశం, బానేష్, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు రాజేష్ వెళ్లారు.

## సీఎం సహాయన నిధి చెక్కు పంపిణీ

**నిర్మల్, ఆగస్టు 20 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ నియోజకవర్గంలోని వివిధ గ్రామాల బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన చెక్కులను బుధవారం మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ్ రెడ్డి పంపిణీ చేశారు. ఆసుపత్రిలో చికిత్సలు పొంది ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్న కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు ఉష్ణవేణి కొట్ట శేఖర్ పార్టీ కార్యకర్తలు ఉన్నారు.





## నాగవంశీకి తారక్ హెల్ప్?

నిర్మాతల్లో కూడా అభిమానులు ఉంటారు. తమ అభిమాన హీరోతో అసోసియేట్ కావడానికి వాళ్లు చాలా ఇష్టపడతారు. సితార ఎంటర్టైన్మెంట్స్ అధినేత నాగవంశీకి జూనియర్ ఎన్టీఆర్ అంటే ఎంతో ఇష్టమన్న సంగతి తెలిసిందే. తన పెదనాన్న చినబాబుతో కలిసి తారక్‌తో 'అరవింద సమేత' సినిమా తీసి పెద్ద హిట్ కొట్టాడు నాగవంశీ. తర్వాత తారక్ కెరీర్లో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కిన 'దేవర' సినిమాను ఫ్యాన్సీ రేటుకు కొని తెలుగు రాష్ట్రాల్లో డిస్ట్రిబ్యూట్ చేశాడు నాగవంశీ. అది అతడికి మంచి ఫలితాన్నే ఇచ్చింది. మరోవైపు జూనియర్ ఎన్టీఆర్ బావమరిది నార్నే నితిన్‌తో 'మ్యాడ్' 'మ్యాడ్ స్క్వేర్' సినిమాలు తీసి తన కెరీర్ ఎదుగుదలలో నాగవంశీ కీలక పాత్ర పోషించాడు. దీంతో తారక్‌కు, అతడి అభిమానులకు నాగవంశీ బాగా దగ్గరయ్యాడు. ఇక్కడిదాకా బాగానే ఉంది కానీ.. ఎన్టీఆర్ బాలీవుడ్ డెబ్యూ మూవీ 'వార్2' దగ్గరికి వచ్చేసరికి కథ అడ్డం తిరిగింది. ఈ చిత్రానికి తెలుగులో సరైన బజ్ క్రియేట్ కాక, బిజినెస్ అనుకున్న మేర జరగని టైంలో నాగవంశీ ఎంటరయ్యాడు. తారక్ సినిమా ఎక్కడా తగ్గకూడదన్న ఉద్దేశంతో రూ.,80 కోట్లు పెట్టి తెలుగు హక్కులు కొన్నాడు. నిజానికి పెద్దగా పోటీ లేని నేపథ్యంలో నాగవంశీ తక్కువ రేటుకు అడిగినా యశ్ రాజ్ ఫిలిమ్స్ వాళ్లు ఇచ్చేవాళ్లేమో. కానీ బిజినెస్ తగ్గితే తారక్ రేంజ్ తగ్గినట్లు అవుతుందని నాగవంశీ ఎక్కువ రేటు పెట్టి సినిమాను తీసుకున్నాడు. 'దేవర' లెక్కలు చూసుకుని.. ఈ రేటు వర్కవుట్ చేయడం పెద్ద కష్టం కాదని అతనుకున్నాడు. కానీ 'వార్2' పెట్టిన రేటులో సగానికి మించి షేర్ రాబట్టలేదు. ఇది నాగవంశీకి పెద్ద ఎదురు దెబ్బే. ఐతే తనకు సపోర్ట్‌గా నిలుస్తూ, బావమరిదిని కూడా హీరోగా నిలబెట్టిన నాగవంశీకి కష్టకాలంలో తారక్ అండగా నిలవాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. యశ్ రాజ్ ఫిలిమ్స్‌తో మాట్లాడి అతడికి సెటిల్మెంట్ చేయడానికి అతను ట్రై చేస్తున్నాడట. అవసరమైతే తన పారితోషకంలో కొంత వెనక్కి ఇవ్వడానికి కూడా తారక్ రెడీ అయినట్లు తెలుస్తోంది. నాగవంశీ తన సినిమాలు వేటికి నష్టం వచ్చినా బయ్యర్లకు నష్టాలు భర్తీ చేస్తుంటాడు. కింగ్డమ్, వార్2 సినిమాలు తేడా కొట్టిన నేపథ్యంలో ఇప్పుడు నాగవంశీ ఇబ్బంది పడుతున్నాడు. తన దగ్గర డిస్ట్రిబ్యూషన్ తీసుకున్న వాళ్లను అతను ఆదుకోవాల్సి ఉంది. కానీ సొంతంగా అతను వీళ్లందరికీ సాయం చేసే పరిస్థితుల్లో లేడు. ఈ నేపథ్యంలోనే 'వార్2' కోసం కట్టిన డబ్బుల నుంచి యశ్ రాజ్ ఫిలిమ్స్ వాళ్లు కొంత వెనక్కి ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. ఇందులో తారక్ కీలక పాత్ర పోషించాడని అంటున్నారు. వాళ్లు వెనక్కి ఇచ్చే డబ్బులతో బయ్యర్లకు చాలా వరకు సెటిల్ అయిపోతుందని.. మొత్తానికి నాగవంశీ స్వల్ప నష్టాలతో గట్టెక్కే అవకాశాలున్నాయని ఇండస్ట్రీ వర్గాలు అంటున్నాయి.

## చిరు ఫ్యాన్స్ కు భారీ సర్‌ప్రైజులు



టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవి ఈ వయసులో కూడా కుర్ర హీరోలతో పోటీ పడుతూ వరుసపెట్టి సినిమాలను చేస్తున్నారు. ప్రస్తుతం చిరూ చేతిలో రెండు క్రేజీ ప్రాజెక్టులున్నాయి. అయితే ప్రతీ ఏడాది చిరంజీవి పుట్టిన రోజు సందర్భంగా తన తర్వాతి మరియు రాబోయే సినిమాల గురించి కొత్త అప్డేట్స్ ను అనౌన్స్ చేసే సాంప్రదాయం గత కొన్నేళ్లుగా కొనసాగుతూ వస్తోంది. చిరంజీవి బర్త్ డే ను పురస్కరించుకుని ఆ రోజున ఆయన ఫ్యాన్స్ కు, మూవీ లవర్స్ కు మరింత గుర్తిండిపోయేలా మేకర్స్ ఏదొక సర్‌ప్రైజ్‌లను ప్లాన్ చేస్తూ ఉంటారు. ఇన్‌సైడ్ టాక్ ప్రకారం, ఈ ఏడాది చిరంజీవి బర్త్ డే కు ఆయన నటిస్తున్నరెండు సినిమాల నుంచి భారీ అప్డేట్స్ రానున్నట్టు తెలుస్తోంది. ప్రస్తుతం చిరూ విశ్వంభరతో పాటూ మెగా157 లో బిజీగా ఉన్న విషయం తెలిసిందే. ఈ రెండింటిలో వశిష్ట దర్శకత్వంలో వస్తోన్న విశ్వంభర సినిమా చాలా కాలంగా ప్రొడక్షన్ లోనే ఉంది. వాస్తవానికి ఈ సినిమా ఎప్పుడో రిలీజవాల్సింది కానీ వీఎఫ్ఎక్స్ వల్ల సినిమా లేటైంది. వీఎఫ్ఎక్స్ విషయంలో తాము కోరుకున్న అవుట్‌పుట్ ను తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్న విశ్వంభర మేకర్స్ ఈ సినిమా నుంచి ఆడియన్స్ ను థ్రిల్ చేసేలా ఓ అప్డేట్‌ను ఇవ్వబోతున్నారని తెలుస్తోంది. యువి క్రియేషన్స్ నిర్మిస్తోన్న ఈ భారీ బడ్జెట్ సినిమాలో త్రిష, ఆషికా రంగనాథన్ హీరోయిన్లు గా నటిస్తున్నారు. దీంతో పాటూ హిట్ మిషన్ అనిల్ రావిపూడి దర్శకత్వంలో మెగాస్టార్ చిరంజీవి మొదటిసారి జట్టు కడుతూ చేస్తున్న మెగా157 నుంచి కూడా ఓ సాలిడ్ అప్డేట్ రానుందంటున్నారు. అంతర్గత సమాచారం ప్రకారం, మెగా157 నుంచి చిరంజీవి బర్త్ డే కు వచ్చే అప్డేట్ టైటిల్ కు సంబంధించిందే అని తెలుస్తోంది. కాకపోతే ఇంకా ఈ విషయంలో ఎలాంటి అధికారిక ప్రకటనా రాలేదు. ఈ రెండు అప్డేట్స్ తో ఈ ఏడాది మెగాస్టార్ పుట్టినరోజు మరింత గ్రాండ్ గా మారబోతుందని ఫ్యాన్స్ అభిప్రాయపడుతున్నారు.



## కీర్తి కిల్లింగ్ లుక్స్..

సోషల్ మీడియాలో వరుస పోస్టులతో రెచ్చిపోతున్న కీర్తి సురేష్, తన ప్రత్యేకమైన స్టైల్‌తో అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. తన ప్రియుడితో పెళ్లి తర్వాత కూడా కీర్తి గ్లామర్‌లో ఏమాత్రం తగ్గకుండా రెగ్యులర్‌గా ఫోటోషూట్లతో మెరిసిపోతుంది. ఇప్పడు మూడు సినిమాలతో ఫుల్ బిజీగా ఉన్న కీర్తి, పెళ్లి తర్వాత కూడా కెరీర్‌ను కొనసాగిస్తోంది. ఈ ఫోటోలో బోల్డ్‌గా అందాలను హైలైట్ చేస్తూ ఇచ్చిన పోజ్‌కు కురాళ్లు ఫ్లాట్ అయిపోతున్నారు. ఇలాంటి డేర్ అండ్ రెరెస్ట్ లుక్‌లో కీర్తి కనిపించడం చాలా అరుదు. ఈ ఫోటోలతో ఇప్పడు ఆన్లైన్లో సెగలు పుట్టిస్తోంది. తాజాగా టాప్‌లెస్ ఫోటోతో సోషల్ మీడియాలో హీట్ పెంచిన కీర్తి, ఆ డేర్ లుక్‌తో ట్రెండింగ్‌లోకి వచ్చేసింది. కీర్తి ఫోటోలపై నెటిజన్లు కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు - "పెళ్లైనా గ్లామర్ తగ్గలేదే!" అంటూ ఫిదా అవుతున్నారు.



## డైరెక్టర్ గా మారిన నేహా శర్మ

చిరుత'సినిమాలో రామ్ చరణ్ హీరోయిన్ గా నటించిన నేహా శర్మ అందరికీ గుర్తుండే ఉంటుంది. ఈ సినిమాలో తన గ్లామర్, స్క్రీన్ ప్రజెన్స్ తో కుర్రకారును ఫిదా చేసింది ఈ బ్యూటీ. తొలి సినిమాతోనే అప్పట్లో భారీ పాపులారిటీ దక్కించుకుంది. ఆ తర్వాత టాలీవుడ్, బాలీవుడ్ లో పలు సినిమాలతో అలరించిన నేహా.. మధ్యలో కొంతకాలం సైలెంట్ అయిపోయింది. చివరిగా 2018లో తమిళ చిత్రం 'సోలో' లో మెరిసింది. దాదాపు రెండేళ్ల గ్యాప్ తరువాత.. మళ్ళీ 2020లో పంజాబీ సినిమాతో రీఎంట్రీ ఇచ్చింది. అప్పటి నుంచి నేహా పలు సినిమాల్లో నటించినప్పటికీ.. క్యామియోలు, చిన్న రోల్స్ కి మాత్రమే పరిమితమైంది. అయితే ఇంతకాలం నటిగా అలరించిన నేహా.. ఇప్పుడు డైరెక్టర్ ఎంట్రీ ఇవ్వబోతోందనే వార్త ప్రస్తుతం నెట్టింట హాట్ టాపిక్ గా మారింది. బాలీవుడ్ నటుడు అజయ్ దేవగన్ నిర్మాణంలో రాబోతున్న ఓ పీరియాడిక్ యాక్షన్ డ్రామాతో నేహా దర్శకురాలిగా పరిచయమవుతున్నట్లు తెలుస్తోంది. చారిత్రక సంఘటనల ఆధారంగా 1945 బ్యాక్ డ్రాప్ లో ఈ సినిమా కథ సాగుతుందని వార్తలు వినిపిస్తున్నాయి. ఇందులో నటుడు సిద్ధాంత్ చతుర్వేది, మోహిత్ కీలక పాత్రల్లో నటించనున్నట్లు సినీ వర్గాల్లో టాక్. అంతేకాదు ఈ సినిమా మ్యూజిక్, టెక్నాలజీ చాలా ఆకర్షణీయంగా ఉండబోతున్నాయని, అంతర్జాతీయ స్థాయిలో దీనిని తెరకెక్కించనున్నారని ప్రచారం జరుగుతోంది. ప్రస్తుతానికి మాత్రం ఈ ప్రాజెక్ట్ కి సంబంధించి మేకర్స్ నుంచి ఎటువంటి అధికారిక ప్రకటన రాలేదు. ఏదేమైనా .. ఇప్పటివరకు నటిగా అలరించిన నేహా.. ఇప్పుడు దర్శకురాలిగా అరంగేట్రం చేయడం సినీ వర్గాల్లో ఆసక్తిని రేపుతోంది. ఈ చిత్రంతో నేహా దర్శకురాలిగా కూడా మంచి సంపాదిస్తారని అభిమానులు ఆశిస్తున్నారు.



బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్యలో

## ఖానాపూర్ వాసికి చోటు

**ఖానాపూర్, ఆగస్టు 20 (ప్రభాత సమాచారం)**

రాష్ట్ర తెలంగాణ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్యలో నిర్మల్ జిల్లా ఖానాపూర్ వాస్తవ్యులుకు చోటు దక్కింది. ఖానాపూర్ వాస్తవ్యుడైన పిసుపాటి వెంకటప్పయ్యకు రాష్ట్ర కార్యవర్గంలో సహాయ కార్యదర్శిగా చోటు కల్పించారు. ఈ మేరకు మంగళవారం వరంగల్ పట్టణంలో జరిగిన ఒక కార్యక్రమంలో అతనికి నియామక పత్రం అందజేశారు. బ్రాహ్మణ సంక్షేమానికి తనవంతు కృషి చేస్తానని వెంకటప్పయ్య అన్నారు.

## కడెం ప్రాజెక్టుకు వరద



**కడెం, ఆగస్టు 20 (ప్రభాత సమాచారం)**

కడెం ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాథోడ్ విటల్, ప్రాజెక్టు పరివాహక ప్రాంత ప్రజలను అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఎగువన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున, వరద నీరు పెరిగితే ప్రాజెక్టు గేట్లను ఎత్తే అవకాశం ఉందని బుధవారం తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రాజెక్టు పరిసరాలు, పరివాహక ప్రాంతాల్లోకి ప్రజలు, పశువులు వెళ్లవద్దని సూచించారు.

## ర్యాగింగ్ చట్టరీత్య నేరం

**ఆదిలాబాద్, ఆగస్టు 20 (ప్రభాత సమాచారం)**

ర్యాగింగ్ చట్టరీత్యా నేరమని, విద్యార్థులు తమ భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని ఆదిలాబాద్ రిమ్స్ మెడికల్ కాలేజీలో జరిగిన యాంటీ ర్యాగింగ్ అవగాహన కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ సలోని పేర్కొన్నారు. కాలేజీలో యాంటీ ర్యాగింగ్ టీమ్‌లను ఏర్పాటు చేయాలని సూచించారు. విద్యార్థులు ర్యాగింగ్‌పై తమ సందేశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ జైసింగ్ కూడా పాల్గొన్నారు.

## నిర్మల్ విద్యార్థికి నీట్ పీజీలో ఉత్తమ ర్యాంకు

**నిర్మల్, ఆగస్టు 20 (ప్రభాత సమాచారం)**



వైద్య విద్య పీజీ కోర్సులకు సం బంధించి విడుదల చేసిన నీటి ఫలితాల్లో నిర్మల్‌కు చెందిన విద్యార్థి డాక్టర్ జల్ద రాశి అత్యుత్తమ ప్రతిభను కనబరిచారు. జాతీయస్థాయిలో ఆమెకు 2398 ర్యాంకు దక్కింది, ఈ ర్యాంకు వందలోపు ఉటుందని చెబుతున్నారు. నిర్మల్ పట్టణంలోని బంగల్‌పేట్‌కు చెందిన రేషన్ డీలర్ గంగాధర్ కూతురు చిన్న ప్పటినుంచి చదువుల్లో దిట్ట. ఎంబిబిఎస్ పూర్తి చేసి నీట్ పరీక్షల్లో పీజీ ఎంట్రన్స్ రాయగా ఆమెకు జాతీయస్థాయిలో 606 మార్కులతో ఈ ర్యాంకు దక్కింది. ఈ సందర్భంగా డాక్టర్ రాశి మాట్లాడుతూ తాను డెర్మటాలజిస్ట్ విభాగంలో సేవలు అందించాలన్న ఆసక్తి ఉందని తెలిపారు. డాక్టర్ రాశిని జిల్లా వాసులు అభినందిస్తున్నారు.

# కవితకు మీరిచ్చే బహుమతి ఇదా?

### బీఆర్ఎస్‌పై కార్మిక సంఘ నేతల ఫైర్

**మంచిర్యాల, ఆగస్టు 20 (ప్రభాత సమాచారం)**

కవిత టీబీజీకేఎస్ గౌరవ అధ్యక్షురాలిగా ఉండడం వల్లనే కేసీఆర్‌తో మాట్లాడే దమ్ము, ధైర్యం చేశారని.. అందుకే సుప్రీంకోర్టులో కొట్టేసిన వారసత్వ ఉద్యోగాలను కారుణ్య నియామకాల పేరిట ఇప్పించారని టీబీజీకేఎస్ సెంట్రల్ ట్రెజరర్ వెంకట్ అన్నారు. బుధవారం ఆయన గోదావరిఖనిలో మీడియాతో మాట్లాడారు. 19,463 నూతన ఉద్యోగాలు ఇప్పించిన ఘనత కవితది అని చెప్పారు. టీబీజీకేఎస్ గౌరవ అధ్యక్షురాలిగా కవితను తొలగించడంపై ఆయన తీవ్ర నిరసన తెలిపారు. అందులో భాగంగానే తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం కేంద్ర కోశాధికారిగా రాజీనామా చేశారు. పదేళ్ల



గౌరవ అధ్యక్షురాలిగా ఉన్నప్పటికీ ఎలాంటి జనరల్ బాడీ మీటింగ్ నిర్వహించకుండానే గౌరవ అధ్యక్షురాలిగా మార్చడం సరికాదన్నారు. ప్రభుత్వానికి, కార్మికులకు వారధిగా కవిత ఉన్నారని చెప్పారు. ఇంత అద్భుతంగా పనిచేసిన కవితకు మీరిచ్చే బహుమతి ఇదా అని ప్రశ్నించారు. కవిత ఆధ్వర్యంలో బాయి బాట కార్యక్రమం త్వరలో ఏర్పాటు చేసుకుంటామని వివరించారు. తామంతా ఎప్పటికి కవితతో పటే ఉంటామని ఈ సందర్భంగా వారు స్పష్టం చేశారు. ఎవరూ ఎన్ని కుట్రలు చేసిన తమను అడ్డుకోలేరన్నారు. తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘానికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఆయన తోపాటే మరో వంద మంది రాజీనామా చేస్తున్నట్లు వెల్లడిం చారు. ఈ కార్యక్రమంలో భువనచంద్ర రాకేష్ , అనిల్, హరీష్, మనోజ్, హరి, రవి, శ్రీకాంత్ రెడ్డి, విష్ణు, గణేష్, హాఫీజ్, నవీన్ రెడ్డి, పృధ్వి, నిశాంత్ సాయి తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు అవసరమైనంత యూరియా ఉంది





**ఆదిలాబాద్, ఆగస్టు 20 (ప్రభాత సమాచారం)**

జిల్లాలో అవసరమైనంత యూరియా అందుబాటులో ఉందని, రైతులు ఆందోళన చెందవద్దని కలెక్టర్ రాజర్షి షా అన్నారు. బుధవారం ఆయన ఇంద్రవెల్లి మండలంలో ఎరువుల దుకాణాలను సబ్ కలెక్టర్ యువరాజ్‌తో కలసి పరిశీలించారు. ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. స్టాక్ రిజిస్టర్‌ను చెక్ చేశారు. ఇంత వరకు ఎన్ని బస్తాల యూరియా విక్రయించారో రిజిస్టర్‌లో తప్పనిసరిగా రాయాలని దుకాణ యాజమానికి సూచించారు. గోదాంలో నిల్వ ఉన్న ఎరువుల బస్తాలను పరిశీలించారు. పాస్ బుక్‌లను చూసి రైతులకు యూరియా ఇవ్వాలన్నారు. రైతులు కూడా పంటలకు మోతాదుకు మించి ఎరువులు వాడొద్దని, అధికంగా వాడటం వలన నేల సాంద్రత దెబ్బ తింటుందని కలెక్టర్ సూచిం చారు. యూరియా పక్కదారి పట్టకుండా అన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు.

# శిథిలావస్థలో ముధోల్ తహశీల్దార్ కార్యాలయం

**ముధోల్, ఆగస్టు 20 (ప్రభాత సమాచారం)**

ముధోల్ నియోజవర్గ కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలోని మూడు గదులలోనే కొన్ని సంవత్సరాల నుండి ముధోల్ ఉపకోశాధి కార్యాలయం కొనసాగుతున్నది. మిగతా గదులలో తహశీల్దార్ కార్యాలయం కొనసాగుతున్నది. ఐతే ఈ భవనం శిథిలావస్థకు చేరి ప్రమాదకరంగా మారింది. పైకప్పు పెచ్చులు ఊడిపోతుండడంతో ఇనుప ఊచలు బయటకు తేలి భయపెడుతున్నాయి. గోడలు, స్తంభాలకు పగుళ్లు ఏర్పడి ఎక్కడికక్కడ ఊడుతున్నాయి. కార్యాలయంలో పనిచేస్తున్న సిబ్బందితో పాటు పనుల నిమిత్తం వచ్చే స్థానికులు సైతం ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని భయాందోళనకు గురవుతున్నారు. కార్యాలయం భవన జీవిత కాలం ముగిసినా ఇంకా అందులోనే కొనసాగించడాన్ని పలువురు విమర్శిస్తున్నారు. నిజాం కాలంలో సుమారు 1920 సంవత్సరంలో ఈ కార్యాలయ భవనం నిర్మించారని ముధోల్ లోని వయోవృద్ధులు పేర్కొంటున్నారు. ఈ భవనం నిర్మించి వంద ఏళ్ళు కావస్తుందని ఇదే భవనంలో తహశీల్దార్ కార్యాలయంతో పాటు ఉపకోశాధికారి కార్యాలయం కొనసాగుతున్నవి తహశీల్దార్ కార్యాలయం శిథిలావస్థకు చేరింది. భవనం స్లాబ్ పెచ్చులు ఊడటమే కాకుండా, వానొస్తే ఊరుస్తోంది. దీంతో కార్యాలయ ఉద్యోగులు బిక్కు బిక్కుమంటూ విధులకు హాజరవుతున్నారు. వర్షాకాలం వచ్చిందంటే చాలు కార్యాలయం మొత్తం తడిసి ముద్దవుతుంది. సుమారు వంద ఏళ్ల పాత భవనం కావడంతో శిథిలావస్థకు చేరింది. ఉద్యోగులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. తహశీల్దార్ గదితో పాటు



అన్ని గదులు దెబ్బతిన్నాయి. వర్షాకాలంలో అన్ని గదుల పైకప్పు నుంచి వర్షం నీరు జలిస్తుందని. ఏ సమయంలో ఎక్కడి నుంచి పైకప్పు పెచ్చులు ఊడుతాయోనని భయపడుతున్నారు. మరమ్మత్తులు చేపట్టిన భవనం నిలువదని ఈ కార్యాలయం భవనం కాలం చెల్లిందని గ్రామస్తులు, అధికారులు సైతం పేర్కొంటున్నారు. ముధోల్-బాసర -తానూర్ మండలాల నుంచి ఈ ట్రెజరీ కార్యాలయంకు అధికారులు, నాయకులు వస్తుంటారు. అంతే కాకుండా నియోజవర్గ కేంద్రం కావడంతో పని నిమిత్తం కార్యాలయంకు అనునిత్యం ప్రజలు వస్తుంటారు. విశాలమైన స్థలం ఉన్నది. కానీ ప్రభుత్వం ఎందుకు నూతన భవన నిర్మాణం కొరకు నిధులు మంజూరు చేయడం లేదన్న ప్రశ్న ఉత్పన్నం అవుతుంది. పేరుకే నియోజకవర్గ కేంద్రం అన్ని సమస్యలే అని ప్రధాన కార్యాలయం నూతన భవన నిర్మాణంకు నోచుకోవడం లేదని పలువురు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు స్పందించి నియోజకవర్గ కేంద్రమైన ముధోల్ తహశీల్దార్ కార్యాలయం ట్రెజరీ కార్యాలయంకు నూతన భవన ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

ఉద్యోగ నియామకాల్లో

## గిరిజనులకు అన్యాయం

**ఉట్నూర్, ఆగస్టు 20 (ప్రభాత సమాచారం)**

ఏజెన్సీ ప్రాంతంలో ఉద్యోగ నియామకాల్లో గిరిజన నిరుద్యోగులకు అన్యాయం జరుగుతూనే ఉందని ఏజెన్సీ సాధన కమిటీ అధ్యక్షుడు సుమేష్ జాదవ్ అన్నారు. బుదవారం మండల కేంద్రంలోని ప్రెస్ భవన్ ఏర్పాటు చేసిన మీడియాతో ఆయన మాట్లాడారు. ఏజెన్సీ ప్రాంతంలో ఉద్యోగ నియామకాల విషయంలో ఐటీడీఏ అధికారులు గిరిజన నిరుద్యోగులకు తీవ్ర అన్యాయం చేస్తున్నారన్నారు. సీఆర్టి పోస్టులు, ఔట్సోర్సింగ్ ఉద్యోగాలు, గురుకుల నియామకాలలో 100 శాతం గిరిజనులతో భర్తీ చేస్తామని చెప్పి అర్హతలేని వారిని కొనసాగిస్తూ ఉన్నారని ఆరోపించారు. ఇటీవల భర్తీ చేసిన సీఆర్టి నియామకా లలో అవకతవకలు జరిగాయని, 18 పోస్టులు మాత్రమే ఉన్నాయని ప్రకటించి, 34 పోస్టులు భర్తీ చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఏజెన్సీ సాధన కమిటీ నాయకులు సీడం గణేష్, మాధవి, రవి, శివ ప్రసాద్, విజయలక్ష్మి, సంగీత పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో అవకతవకలు

**వాంకిడి, ఆగస్టు 20 (ప్రభాత సమాచారం)**

మండలంలో ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక అవకతవకలు జరిగాయని, దీనిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి సుచిత్ డిమాండ్ చేశారు. బుధవారం స్థానికంగా ఏర్పా టు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు మండలంలో అర్హులైన లబ్ధిదారులను పక్కన పెట్టి. కాంగ్రెస్ నాయకులకు వారి కార్యకర్తలకు ఎంపిక చేసిన ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని ఆరో పించారు. ఇందుకు సంబంధించిన పూర్తి ఆధారాలు తనవద్ద ఉన్నాయని అధికారులు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో లబ్దిదారులతో ఎంపీడీవో కార్యాలయాన్ని ముట్టడిస్తామన్నారు.

## జీఓ 49 వెంటనేరద్దు చేయాలి

### మోకు దెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్

**కాగజ్‌నగర్, ఆగస్టు 20 (ప్రభాత సమాచారం)**

జీఓ 49 వెంటనే రద్దు చేయాలని మోకు దెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆంజనేయులు గౌడ్ అన్నారు. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్‌లో నిరవధిక సత్యాగ్రహ దీక్ష చేపట్టిన బీజేపీ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబుకు ఆయన మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, “ప్రజాభిప్రాయం తీసుకోకుండా, శాస్త్రీయ పద్ధతి అనుసరించకుండా, ప్రజల ఇష్టానికి విరుద్ధంగా కాంగ్రెస్ ప్రభుత్వం జారీ చేసిన జీ.ఓ. నెంబర్ 49ను వెంటనే రద్దు చేయాలి” అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు వై. కృష్ణకుమారి, అసెంబ్లీ కన్వీనర్ సొల్లు లక్ష్మి, జిల్లా కార్యదర్శి జైపూర్ నవీన్ గౌడ్, మోకుదెబ్బ జిల్లా అధ్యక్షుడు కోండ్ర మనోహర్ గౌడ్, జిల్లా కార్యదర్శి సమీర్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# కరెంట్ కోసం ఆందోళన



బేల, ఆగస్టు 20 (ప్రభాత సమాచారం)
ఆదిలాబాద్ జిల్లా బేల మండలంలోని మసాలా(బి) గ్రామస్తులు రాత్రి వేళ కరెంటును సరఫరా చేయకపోవడంతో ఆందోళనకు దిగారు. మూడు రోజుల నుంచి రాత్రి కరెంటు ఇవ్వకపోవడంతో బుధవారం రాత్రి వర్షంలో కూడా సబ్ స్టేషన్ ఎదుట గ్రామస్తులు సెల్ లైట్ల వెలుతురులో నిరసన తెలిపారు. జిల్లా విద్యుత్ శాఖ అధికారులు వచ్చి తమ సమస్యను పరిష్కరించే వరకు ఆందోళన విరమించమని భీష్మించుకు కూర్చున్నారు. రాత్రి 9 గంటల వరకు కూడా సబ్ స్టేషన్ వద్దనే ఉన్నారు. సమస్య తీర్చే వరకు మండలం మొత్తం విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ.. మసాలా గ్రామంలో లోవోల్టేజీ సమస్య ఉందని విన్నవించినా విద్యుత్ శాఖ అధికారులు స్పందించడం లేదన్నారు. విద్యుత్ సరఫరా ఎందుకు చేయడం లేదంటూ విద్యుత్ శాఖ అధికారులు నిలదీశారు. చిన్నపాటి చినుకులు వచ్చినా.. గాలి వీచిన విద్యుత్ సరఫరా నిలిపి వేయడం సరి కాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉచిత విద్యుత్ సరఫరా చేస్తుందన్నా మాటే తప్ప 24 గంటల కరెంటు ఉండడం లేదన్నారు. కరెంటు పోతే ఎప్పుడు వస్తుందో అని గంటలు తరబడి వేచి చూడాల్సి వస్తుందని రాత్రి వేళల్లో ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.



## రాష్ట్ర బ్రహ్మణ సేవ సంఘం కార్యవర్గంలో
# నిర్మల్ నాయకులు

నిర్మల్, ఆగస్టు 20 (ప్రభాత సమాచారం)



తెలంగాణ రాష్ట్ర బ్రాహ్మణ సేవ సంఘ సమాఖ్య ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికల్లో నిర్మల్‌కు చెందిన బ్రాహ్మణ సంఘం నాయకులకు పలు పదవులు వచ్చినట్లు సంఘ సభ్యులు తెలిపారు రాష్ట్ర అధ్యక్షునిగా రాము శర్మ ప్రధాన కార్యదర్శిగా వైద్య ప్రభాకర్ శర్మ ఆధ్వర్యంలో హైదరాబాదులో రాష్ట్ర కమిటీ సమావేశం నిర్వహించగా నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. నిర్మల్ నుండి రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా సిరిగ రవీందర్, వెంకట పురుష్య ఖానాపూర్ సిరిగ రమేష్ విజయ్ కుమార్ మరియు ఆర్గనైజింగ్ సెక్రటరీగా గుణవంతురావ్ జోషి గారిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సిరిగ రవీందర్ మాట్లాడుతూ... ప్రస్తుత పరిస్థితుల్లో బ్రాహ్మణ సమాజం ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు పాలకులకు విన్నవిస్తూ బ్రాహ్మణ సమాజానికి ఈడబ్ల్యుఎస్. ప్రభుత్వ స్కీంలో సంబంధించిన అన్ని కూడా అర్హులైన బ్రాహ్మణులకు అందించడానికి కృషి చేస్తానని జాయింట్ సెక్రటరీగా నన్ను మరియు నాతోటి పెద్దలను ఇక గ్రీవంగా ఎన్నుకొనుటలో సహకరించిన నిర్మల్ బ్రాహ్మణ సమాజానికి మరియు రాష్ట్ర లోని అన్ని బ్రాహ్మణ సంఘాలకు మరియు రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

# కొల్హాపూర్ వరదలో రాంనగర్ యాత్రికులు

మంచిర్యాల, ఆగస్టు 20 (ప్రభాత సమాచారం)
మంచిర్యాల పట్టణం రాంనగర్‌కు చెందిన పలు కుటుంబాలు మహారాష్ట్రలో తీర్థయాత్రకు వెళ్లి తిరుగు ప్రయాణంలో కొల్హాపూర్ జిల్లాలో వరదల్లో చిక్కుకున్నారు. ఈ విషయమై బాధితులు బీజేపీ నాయకుడు రఘునాథ్ వెరబెల్లిను సహాయం కోసం సంప్రదించగా, ఆయన వెంటనే స్పందించి మహారాష్ట్ర ఔసా ఎమ్మెల్యే అభిమన్యు పవార్‌కు విషయం తెలియజేశారు. ఎమ్మెల్యే పవార్ ఈ అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లగా, ప్రధాన కార్యదర్శి కొల్హాపూర్ జిల్లా కలెక్టర్‌కు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం కలెక్టర్ పర్యవేక్షణలో తక్షణ సహాయక చర్యలు చేపట్టి బాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. అంతేకాక, వారిని స్వస్థలాలకు సురక్షితంగా చేరుకునేలా అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించినట్లు సమాచారం. ముంబయిలో భారీ వర్షాల కారణంగా గురువారం రెండు రైళ్లను రద్దు చేసినట్లు దక్షిణ మధ్య రైల్వే తెలిపింది. ఈ మేరకు పీఆర్వో రాజేశ్ షిండే ఓ ప్రకటన విడుదల చేశారు. గురువారం నాటి జల్నా-ఛత్రపతి శివాజీ మహారాజ్ టెర్మినల్ వందే భారత్ ఎక్స్ ప్రెస్ (20705), బల్లార్షా-ఛత్రపతి శివాజీ మహారాజ్ టెర్మినల్ నందిగ్రాం ఎక్స్ప్రెస్(11002) రద్దు చేసినట్లు పేర్కొన్నారు.

# వరద ప్రాంతాల్లో పర్యటించిన ఎమ్మెల్యే పాయల్ శంకర్



ఆదిలాబాద్, ఆగస్టు 20 (ప్రభాత సమాచారం)
ఆదిలాబాద్ నియోజకవర్గంలో గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో నీట మునిగిన పంట పొలాలను ఎమ్మెల్యే పాయల్ శంకర్ పరిశీలించారు. బుధవారం జైనథ్ మండలంలోని పెండల్వాడ, బాలపూర్, సాంగ్వి, కౌఠ తదితర పెన్ గంగా నది పరివాహక గ్రామాల్లో వ్యవసాయ శాఖ అధికారులు వెంటబెట్టుకొని పర్యటించారు. ఈ సందర్భంగా నీట మునిగిన పంట పొలాలను పరిశీలించి, రైతులతో మాట్లాడి వారికి ధైర్యాన్ని కల్పించారు.అనంతరం స్థానిక క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభు త్వం నష్టపోయిన రైతులకు రూ.10,000 ఇస్తే ఎలాంటి లాభం లేదని మిగతా విత్తనాలను సబ్సిడీలో అందించాల ని సూచించారు. అదేవిధంగా కోతకు గురైన భూములను చదును చేసుకునేందుకు ఎన్ఆర్ఈజీఎస్‌ను అనుసంధానం చేయాలని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఫసల్ బీమా యోజన పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసి ఉంటే రాష్ట్ర ప్రభుత్వం పై భారం పడకుండా ఉండేదని, రైతులకు సైతం ఇలాంటి ఇబ్బందులు తప్పేవని అన్నారు. ఇప్పటికే రైతులు 70 నుండి 80 శాతం వరకు పెట్టుబడులు పెట్టారని, సర్వం కోల్పోయిన రైతులను ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఇలాంటి ప్రకృ తి విపత్తుల సమయంలో రాజకీయాలకు వెళ్లకుండా శాశ్వత పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సూచించారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు బ్రహ్మానంద్, పలువురు నాయకులు పాల్గొన్నారు.



# పాఠశాల ఏర్పాటు చేయండి

సిరికొండ, ఆగస్టు 20 (ప్రభాత సమాచారం)
సిరికొండ మండలం, కుంటగూడ గ్రామ పంచాయతీ పరిధిలోని పాలవాగు గ్రామంలో స్వాతంత్ర్యం వచ్చి 79 ఏళ్లు గడిచినా విద్యకు దూరంగా ఉన్న గిరిజన పిల్లలకు విద్యను అందించాలని గ్రామస్తులు కోరారు. జిల్లా కలెక్టర్‌కు కాంగ్రెస్ కార్యకర్తలు దరఖాస్తు చేసుకోవడంతో, కలెక్టర్ స్పందించి సమస్యను పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టారు. పాఠశాల భవనం, ఉపాధ్యాయులు లేని ఈ గ్రామంలో విద్యార్థులకు వెంటనే విద్యను అందించాలని గ్రామస్తులు కోరారు. కలెక్టర్ చొరవతో గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు.

# భారీ వర్షాలు.. రెండు రైళ్లు రద్దు

ఆదిలాబాద్, ఆగస్టు 20 (ప్రభాత సమాచారం)
ముంబయిలో భారీ వర్షాల కారణంగా గురువారం రెండు రైళ్లను రద్దు చేసినట్లు దక్షిణ మధ్య రైల్వే తెలిపింది. ఈ మేరకు పీఆర్వో రాజేశ్ షిండే ఓ ప్రకటన విడుదల చేశారు. గురువారం నాటి జల్నా-ఛత్రపతి శివాజీ మహారాజ్ టెర్మినల్‌వందే భారత్ ఎక్స్ ప్రెస్ (20705), బల్లార్షా-ఛత్రపతి శివాజీ మహారాజ్ టెర్మినల్ నందిగ్రాం ఎక్స్ప్రెస్(11002) రద్దు చేసినట్లు పేర్కొన్నారు.

## అంబులెన్స్‌లో ప్రసవం...
# తల్లీబిడ్డా క్షేమం

వాంకిడి, ఆగస్టు 20 (ప్రభాత సమాచారం)
వాంకిడి మండలం కిరిడీ గ్రామానికి చెందిన గర్భిణికి పురిటి నొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు 108 అంబులెన్స్ కు సమాచారం ఇచ్చారు. గర్భిణిని వాంకిడి మండల కేంద్రంలోని పిహెచ్సికి ప్రవహిస్తుండగా మార్గ మధ్యంలో తేజపూర్ సమీపంలో గర్భిణీకి పురిటి నొప్పులు ఎక్కువ కావడంతో 108 ఈఎంటి సంతోష్ డెలివరీ చేశారు. ఆడ పిల్లకు జన్మనిచ్చిన వసంతకు ఇది మూడో కాన్పు. తల్లి బిడ్డలను మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అంబులెన్స్‌లో డెలివరీ చేయడంతో కుటుంబ సభ్యులు ఈఎంటి సంతోష్, పైలట్ భీమావును అభినందించారు.



# సత్వర వ్యాధి నిర్ధారణే క్షయ వ్యాధి నివారణకు మార్గం

## డాక్టర్ సుధాకర్ నాయక్

బెల్లంపల్లి, ఆగస్టు 20 (ప్రభాత సమాచారం)
సత్వర వ్యాధి నిర్ధారణే క్షయ వ్యాధి నివారణకు ఏకైక మార్గమని జిల్లా క్షయ నివారణ అధికారి డాక్టర్ సుధాకర్ నాయక్ అన్నారు. బుధవారం భీమిని పీహెచ్సీ పరిధిలోగల జన్కాపూర్ గ్రామంలో ఆయుష్మాన్ శిబిరం ఏర్పాటు చేసి గ్రామస్తులతో మాట్లాడారు. క్షయ వ్యాధి నివారణ కోసం అవగాహన కల్పించారు. రెండు వారాలపాటు దగ్గు ఉన్నట్లయితే దానిని క్షయ వ్యాధిగా అనుమానించాలని సూచించారు. జిల్లాలోని ప్రతి ఆరోగ్య కేంద్రంలో క్షయ వ్యాధి నిర్ధారణ కోసం తెమడ పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. క్షయ వ్యాధి నిర్ధారణ జరిగితే ఉచితంగా చికిత్స అందిస్తూ పూర్తయ్యే వరకు ప్రతి నెల రూ 1000 పోషణ భత్యాన్ని ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. వ్యాధి నిరోధక శక్తి తక్కువగా ఉన్నవారికి ఈ వ్యాధి తొందరగా సోకుతుందని, దీనిని దృష్టిలో పెట్టుకొని అన్ని రకాల పోషకాలు లభించే ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. సత్వరమే వ్యాధి నిర్ధారణ జరిగి చికిత్స అందిస్తే వ్యాధిని అరికట్టవచ్చని సూచించారు. ముఖ్యంగా పొగాకు నమిలే వారిలో ఈ వ్యాధి సోకే ప్రమాదం ఉంటుందన్నారు. వైద్య శిబిరంలో అవసరం ఉన్నవారికి అన్ని రకాల పరీక్షలు చేశారు. ఎక్స్ రే అవసరం ఉన్నవారిని 102 వాహనం ద్వారా బెల్లంపల్లి ఏరియా ఆసుపత్రికి తీసుకెళ్లి పరీక్షల అనంతరం తిరిగి గ్రామానికి తీసుకువస్తామన్నారు. అనంతరం బిపి, షుగర్, హెచ్ఐవి, హెపటైటిస్ బి, టీబీ పరీక్షలు నిర్వహించారు.



# పంట నష్టపోయిన రైతులు అధైర్యపడొద్దు




- వరద నష్టాల నివారణకు చర్యలు తీసుకోవాలి
- జిల్లాలో సర్వే చేసిన అధికారులు పూర్తి స్థాయిలో నివేదికలు సమర్పించాలి
- అధికారులతో సమీక్షా సమావేశంలో ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు

**ఆసిఫాబాద్, ఆగస్టు 20 (ప్రభాత సమాచారం)** జిల్లాలో వరదవల్ల పంట నష్టపోయిన రైతాంగాన్ని అదుకుంటామని, అధైర్య పడొద్దని ఉమ్మడి జిల్లా ఇన్ చార్జీ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. కలెక్టరేట్‌లో వరదల వల్ల జరిగిన నష్టాల నివారణపై బుధవారం అధికారులతో సమీక్షించారు. అంతకు ముందు మండలంలోని రాజూరా గ్రామంలో వరదలకు దెబ్బతిన్న కల్వర్టును పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జిల్లాలో వారం రోజుల్లో కురిసిన బారీ వర్షాల వల్ల ఏర్పడిన నష్టాల నివారణకు అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో తక్కువ సమయంలో ఎక్కువ వర్షపాతం నమోదైనందున వాగులు, ఒర్రెలు ప్రమాదకర స్థాయిలో ప్రవహించడంతో లోతట్టు ప్రాంతాలు జలమయమయి నష్టం వాటిల్లిందన్నారు. వర్షాల వల్ల జిల్లాలో 6,453 ఎకరాల్లో పంట నష్టం జరిగిందని అధికారులు ప్రాథమికంగా అంచనా వేశారని అన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి పూర్తి స్థాయిలో వరద నష్టాల నివేదికలు సమర్పించాలని అదేశించారు. పంటనష్ట పోయిన పంటలకు ఎకరానికి రూ. 10వేల నష్టపరిహారం అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. తెగిపోయిన రోడ్లు, వంతెనలు, లోలెవల్ వంతెనల వద్ద త్వరితగతిన మరమ్మతు పనులు చేపట్టాలని సూచించారు. భారీ వర్షాల కారణంగా కూలీన ఇళ్లు గోడల వివరాలను అందించాలని చెప్పారు. జిల్లాలో చనిపోయిన పశువుల వివరాలతో నివేదికలను రుపొందించి సమర్పించాలని సూచించారు. ఎమ్మెల్సీ దండె విఠల్ మాట్లాడుతూ భారీ వర్షాలతో జిల్లాలో ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొవలసి వచ్చిందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు అటవీశాఖ అడ్డు పడుతుందని చెప్పారు. నిర్మాణాలు సజావుగా సాగేలా చర్యలు తీసుకోవాలని మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. ఎమ్మెల్యే కోవలక్ష్మి మాట్లాడుతూ కుమరంభీం ప్రాజెక్టు అనకట్ట దెబ్బతినడంతో అధికారులు కవర్లు కప్పారని ప్రస్తావించారు. వట్టివాగు ప్రాజెక్టు ప్రదాన కాలువకు గండి ఏర్పడిందన్నారు. దీంతో రైతాంగానికి సాగునీరు అందడంలేదని మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. కలెక్టర్ వెంకటేష్ దోత్రే మాట్లాడుతూ భారీ వర్షాలకు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అనంతరం భారీ వర్షాల కారణంగా ఆసిఫాబాద్ మండలంలోని మాలన్‌గోంది గ్రామానికి చెందిన సిడాం గంగుకు సంబందించిన మేకలు, గొర్రెలు మృత్యువాత పడటంతో రూ. 1.50 లక్షల ప్రొసిడింగ్‌ను అందజేశారు. కార్యక్రమంలో ఎస్పీ కాంతిలాల్ పాటిల్, అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, డేవిడ్, సబ్ కలెక్టర్ శ్రద్ధశుక్లా, ఎఫ్‌డీవో సుశాంత్, మాజీ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీష్, నియోజకవర్గ ఇన్‌ఛార్జీ అజ్మీర శ్యాంనాయక్, మాజీ ఎంపీపీ బాలేశ్వర్‌గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు మాసాదే చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# టీబీజీకేఎస్ గౌరవ అధ్యక్షుడిగా కొప్పుల ఈశ్వర్

**కొప్పుల ఈశ్వర్‌ను కలిసిన ఉమ్మడి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బాల్క సుమన్, దివాకర్ రావు, దుర్గం చిన్నయ్య**




**శ్రీరాంపూర్, ఆగస్టు 20 (ప్రభాత సమాచారం)** టీబీజీకేఎస్ గౌరవ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను కోల్‌బెల్ట్ ప్రాంత ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, సింగరేణి ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. బుధవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం(టీబీజీకేఎస్) రాష్ట్ర కార్యవర్గ సమావేశాన్ని యూనియన్ అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. కోల్‌బెల్ట్ ప్రాంత ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, సింగరేణి వ్యాప్తంగా 11 ఏరియాల టీబీజీకేఎస్ కేంద్ర కార్యవర్గ ప్రతినిధులు పాల్గొన్నారు. బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచనతో టీబీజీకేఎస్ తీర్మానం మేరకు యూనియన్ గౌరవ అధ్యక్షుడిగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి తెలిపారు. జాగృతిలో పనిచేస్తూ యూనియన్‌లో కొనసాగుతున్నవెంకటేశ్(గోదావరిఖని), నరేశ్(భూపాల్‌పల్లి)ని టీబీజీకేఎస్ యూనియన్ నుంచి తొలగిస్తూ సమావేశంలో నిర్ణయించారు. రెండు విభాగాల్లో పనిచేయడం కుదరదని నాయకులు చెప్పారు. అనంతరం కొప్పుల ఈశ్వర్‌కు అభినందనలు తెలుపుతూ టీబీజీకేఎస్ అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డితో పాటు మాజీ ఎమ్మెల్యేలు, నాయకులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు బాల్క సుమన్, దివాకర్‌రావు, దుర్గం చిన్నయ్య, కోరుకంటి చందర్, పుట్ట మధు, టీబీజీకేఎస్ ప్రధాన కార్యదర్శి సురేందర్‌రెడ్డి, కృష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్ రామ్మూర్తి, ఉపాధ్యక్షుడు కొమురయ్య, రమేశ్, కేంద్ర కార్యదర్శి సత్తయ్య, చీఫ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి రమేశ్, ఆర్గనైజింగ్ కార్యదర్శి అన్వేష్‌రెడ్డి, మాజీ ఉపాధ్యక్షుడు పెట్టం లక్షణ్, వివిధ ఏరియాల నాయకులు పాల్గొన్నారు.

**మందమర్రి ఏరియా నుంచి..**

టీబీజీకేఎస్ గౌరవ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన కొప్పుల ఈశ్వర్‌కు మందమర్రి ఏరియా టీబీజీకేఎస్ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు సంపత్, సంపత్ కుమార్, సీహెచ్. వెంకటరమణ, రాజన్న, శ్రీనివాస్, బాపూరావు, రమేశ్, బెల్లం అశోక్, కొట్టు రమేశ్, బడికెల రమేశ్ పాల్గొన్నారు.




# తల్లిపాలు శిశువుకు అమృతతూల్యం

**బేబీ ఫీడింగ్ రూంను ప్రారంభించిన మంత్రి జూపల్లి**

**నిర్మల్, ఆగస్టు 20 (ప్రభాత సమాచారం)** శిశువులకు తల్లిపాలు అత్యుత్తమ ఆహారం అని ఉమ్మడి జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు. మంగళవారం ఆర్డీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన బేబీ ఫీడింగ్ రూమ్‌ను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్‌తో కలిసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పుట్టిన వెంటనే తల్లిపాలు ఇవ్వడం వలన శిశువుల రోగనిరోధక శక్తి పెరగడమే కాకుండా సమృద్ధిగా పోషకాహారం అందుతుందని తెలిపారు. తల్లిపాలు ఇవ్వడం వల్ల తల్లికి కూడా ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని, రక్తహీనత, రొమ్ము క్యాన్సర్ వంటి వ్యాధుల నుంచి రక్షణ పొందే అవకాశం ఉందని వైద్యులు సూచించారని మంత్రి తెలిపారు. ప్రతి శిశువుకూ తల్లి పాలు అందించాల్సిన అవసరాన్ని వైద్యశాఖ అధికారులు ఈ సందర్భంగా తల్లిదండ్రులు, గర్భిణీలు, పాలిచ్చే తల్లులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ దండే విట్టల్, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, ఆర్డీవో రత్న కళ్యాణి, డీఎమ్అండ్‌హెచ్ఓ డా.రాజేందర్, అధికారులు పాల్గొన్నారు.






విలేకరులు కావలెను
ప్రభాత సమాచారం
ఆదిలాబాద్ Digital Edition
మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్
వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న ప్రభాత సమాచారం తెలుగు దినపత్రికకు ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పని చేయుటకు జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారిగా ఆర్సీ ఇన్‌చార్జీలు, మండలాల వారిగా విలేకరులు కావలెను.
ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి
9440977660, 9110718194
PRABHATHASAMACHARAM.COM
TELANGANA TELUGU DAILY

# పంట చేలను ముంచెత్తిన ప్రాణహిత వరద

**బెజ్జూర్, ఆగస్టు 20 (ప్రభాత సమాచారం)** ప్రాణహిత నదికి మరోసారి వరద పోటెత్తడంతో తీర ప్రాంతాల్లోని పత్తి పంట వరద నీటిలో మునిగిపోయింది. మండల సరిహద్దులో ప్రవహిస్తున్న ప్రాణహిత నది మహారాష్ట్రలోని ఎగెవ ప్రాంతంలో కురుస్తున్న వర్షాలకు నదికి భారీగా బ్యాక్ వాటర్ రావడంతో పంట పొలాల్లోకి నీరు చేరింది. దీంతో రైతులు సాగు చేస్తున్న పత్తి పంట మరోసారి నీట మునగడంతో తీర ప్రాంత రైతులకు తీరని నష్టం మిగిల్చింది. ఇప్పటికే ప్రాణహిత నదికి వరద రూపంలో పత్తి పంటను ముంచెత్తగా మరోసారి వచ్చిన వరద కారణంగా రైతుల కష్టం కన్నీటి పాలు కావడంతో లబోదిబో మంటున్నారు. సాగు కోసం ఇప్పటికే లక్షల రూపాయల పెట్టుబడి రూపంలో ప్రాణహిత నది పత్తి పంట తుడిచి పెట్టుకుపోవడంతో కనీసం పెట్టుబడులు కూడా వచ్చే అవకాశం లేకుండా పోయిందని రైతులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. బ్యాక్ వాటర్ కారణంగా తలాయి, పాపన్నపేట, గ్రామాల మధ్య రాక పోకలు స్తంభించి పోయాయి. కౌటాల మండలంలోని తుమ్మిడిహెట్టి వద్ద ప్రాణమిత నది నిండుకుండలా ప్రవహిస్తోంది. ఎగువన మహారాష్ట్రలోని కురిసిన భారీ వర్షాలకు వార్ధా, పెన్‌గంగా కలయికతో ఏర్పడిన ప్రాణహిత ఉదృతంగా ప్రవహిస్తోంది. ప్రాణహిత పుష్కర ఘాట్‌ను తాకుతూ ప్రవహిస్తోంది. మరో నాలుగు మెట్లను తాకితే పుష్కర ఘాట్ పూర్తిగా మునిగి పోతుంది. ప్రాణహిత నిండుకుండలా ప్రవహిస్తూ ఉండడంతో సందర్శకులు నది అందాలను వీక్షిస్తున్నారు. ప్రాణహిత, వార్ధా నది పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరిస్తున్నారు.



**మళ్లీ ఉప్పొంగిన పెన్‌గంగా...**

మహారాష్ట్రలోని ఎగువ ప్రాంతంలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా సిర్పూర్(టి) మండలంలోని హుడ్కిలి, వెంకట్రావుపేట సమీపంలో పెన్‌గంగా ఉధృతంగా ప్రవహించింది. వంతెన పైనుంచి నీరు ప్రవహించడంతో రాక పోకలు నిలిచి పోయాయి. వంతెనల సమీపంలో ఎస్సై కమలాకర్ ఆధ్వర్యంలో పోలీసు బందో బస్తు నిర్వహించారు.